



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 11 సంచిక : 346 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ బుధవారం 20 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :346 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA WED 20 AUGUST 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## విపక్షాల ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తెలుగు తేజం!

- ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి
- సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ రెడ్డి
- ఆయన స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా
- ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీ
- ఏకగ్రీవం చేయాలన్న అధికార పక్షం ఆశలకు గండి



వివరాలు 2లో..

## కోటాలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుకు గ్రీన్ సిగ్నల్

### కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు ఇవే



పెన్ పవర్ డెస్క్: రాజస్థాన్‌లోని కోటా-బురిడీ లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోటా ఎయిర్‌పోర్ట్‌కు 440.06 హెక్టార్ల భూమి, రూ.1507 కోట్ల మంజూరుకు మంత్రి మండలి

వివరాలు 2లో..

## తాడిపత్రికి వీసా కావాలా?.. ప్రజలు అడ్డుకుంటే నా ఇల్లు రాసిస్తా

### జేసీపై కేతిరెడ్డి పెద్దారెడ్డి ఫైర్

- తాడిపత్రిలోకి రాకుండా తనను అడ్డుకుంటున్నారన్న కేతిరెడ్డి
- పోలీసులను అడ్డుపెట్టుకుని జేసీ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపణ
- అభివృద్ధిలో పోటీ పడాలంటూ జేసీ ప్రభాకర్ రెడ్డికి సవాల్



పెన్ పవర్ డెస్క్:అనంతపురం జిల్లాలోని తాడిపత్రి నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కాయి. తాడిపత్రికి వెళ్లాలంటే వీసా ఏమైనా తీసుకోవాలా? అని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత కేతిరెడ్డి పెద్దారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి పోలీసులను అడ్డుపెట్టుకుని, తనను నియోజకవర్గంలోకి అడుగుపెట్టనీయకుండా చేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అనంతపురంలో ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... పోలీసుల అండతోనే జేసీ ప్రభాకర్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని, అధికారులు ఆయన చేతిలో బందీలుగా మారారని ఆరోపించారు. తాను ఎక్కడికి వెళ్లినా పోలీసులు తనను అనుసరిస్తున్నారని, తనపై ఆంక్షలు విధించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడిపత్రిలో వైసీపీ నేతలపై జేసీ వర్గీయులు దాడులు చేస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాజకీయ కక్ష సాధింపులు మానుకుని, దమ్ముంటే అభివృద్ధిలో పోటీ పడాలని జేసీకి సవాల్ విసిరారు. తాడిపత్రిలో

వివరాలు 2లో..

## ఆయనకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని టీడీపీ, వైసీపీ, జనసేన, బీఆర్ఎస్ లను కోరుతున్నా

- ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి
- ఆయన ఎంపిక తెలుగు ప్రజలకు గర్వకారణమన్న వైఎస్ షర్మిల
- ఆయన ఏ పార్టీకి చెందినవారు కాదని, స్వతంత్ర నిపుణుడని వెల్లడి
- పార్టీలకతీతంగా సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వాలని తెలుగు పార్టీలకు పిలుపు
- చంద్రబాబు, జగన్, పవన్ కళ్యాణ్, కేసీఆర్‌కు ప్రత్యేక విజ్ఞప్తి
- తెలుగు బిడ్డకు దక్కిన గౌరవాన్ని నిలబెట్టాలని సూచన



పెన్ పవర్ డెస్క్:ఇండియా కూటమి తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తెలుగువాడైన జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని ప్రకటించిన నేపథ్యంలో, వైఎస్ షర్మిల తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన రాజకీయ పార్టీలకు ఒక కీలక విజ్ఞప్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా ఆలోచించి, తెలుగు బిడ్డగా జస్టిస్ సుదర్శన్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు.ఈ మేరకు టీడీపీ అధినేత చంద్రబాబు, వైసీపీ అధ్యక్షుడు జగన్, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సహకరించాలని మంగళవారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేయడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణమని ఆమె అభివర్ణించారు.జస్టిస్ సుదర్శన్ రెడ్డి

వివరాలు 2లో..

# పీ4 కింద దత్తత.. స్వచ్ఛందమే

### నేనూ మార్గదర్శినే... 250 కుటుంబాల బాగోగులకు సమయం కేటాయిస్తా



- రాష్ట్రంలో పీ4 కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన ప్రభుత్వం
- పేదరికంపై ప్రజా భాగస్వామ్యంతో పోరాటమని స్పష్టం చేసిన సీఎం
- కుప్పంలో 250 పేద కుటుంబాలను వ్యక్తిగతంగా దత్తత తీసుకున్న చంద్రబాబు
- ప్రజల ఆరోగ్యం కోసం 'సంజీవని' పేరుతో సరికొత్త పథకం ప్రకటన
- సాయంతో పాటు పేద కుటుంబాలకు భరోసా ఇవ్వాలని మార్గదర్శులకు పిలుపు
- 13 లక్షలకు పైగా కుటుంబాలను దత్తత తీసుకున్న 1.41 లక్షల మంది మార్గదర్శులు



పెన్ పవర్ డెస్క్:"నేను కూడా ఒక మార్గదర్శినే. మాటలు చెప్పడమే కాదు, చేతల్లో చూపిస్తాను" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో 250 పేద కుటుంబాల బాధ్యతను వ్యక్తిగతంగా తీసుకుంటున్నానని ఆయన ప్రకటించారు. ముఖ్యమంత్రిగా, పార్టీ అధ్యక్షుడిగా తాను ఎంత బిజీగా ఉన్నప్పటికీ, దత్తత తీసుకున్న ఆ కుటుంబాల బాగోగుల కోసం కచ్చితంగా సమయం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో మంగళవారం జరిగిన 'పీ4' (ప్రజలు-ప్రభుత్వం-ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన) కార్యక్రమం ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "పేదలకు సేవ చేసినప్పుడు కలిగే సంతృప్తి మరెందులోనూ రాదు. సమాజం ఇచ్చిన సహకారంతో పైకి వచ్చిన వారు, తిరిగి సమాజానికి సేవ చేయాలి. మార్గదర్శులు కేవలం డబ్బులు ఇచ్చి చేతులు దులుపుకోకుండా, బంగారు కుటుంబాలకు అండగా నిలిచి భరోసా ఇవ్వాలి" అని పిలుపునిచ్చారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే ఎన్టీఆర్ సిద్ధాంతాన్ని తాము బలంగా నమ్ముతామని, కూటమి

వివరాలు 2లో..

## విష ప్రచారాలు ఆపాలి

### జగన్‌కు మంత్రి నారాయణ సూచన

- అమరావతి మునిగిపోతోందన్న విష ప్రచారాలను ఆపాలన్న నారాయణ
- కొండవీటి వాగుకు మట్టి అడ్డంగా వదిలేయడమే ప్రస్తుత పరిస్థితికి కాణమని వెల్లడి
- ఇలాగే చేస్తే ఉన్న 11 సీట్లు కూడా వైసీపీకి దక్కవని హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:రాజధాని అమరావతిపై వైసీపీ అధినేత జగన్ చేస్తున్న విష ప్రచారాన్ని ఇకనైనా ఆపాలని రాష్ట్ర మంత్రి నారాయణ హితవు పలికారు. అమరావతి మునిగిపోతోందంటూ చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించిన ఆయన, వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడవద్దని సూచించారు. కొండవీటి వాగు పరిసరాల్లో నీరు

వివరాలు 2లో..

## సింధు జలాల ఒప్పందం

### నెహ్రూపై మరోసారి విరుచుకుపడ్డ ప్రధాని మోదీ

- సింధు జలాల ఒప్పందం నెహ్రూ చేసిన చారిత్రక తప్పిదం అన్న ప్రధాని మోదీ
- దేశాన్ని నెహ్రూ రెండుసార్లు విభజించారని తీవ్ర విమర్శలు
- ఒప్పందం వల్ల రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపణ
- మోదీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ప్రియాంక గాంధీ
- గతాన్ని వదిలి ప్రస్తుత సమస్యలపై మాట్లాడాలని కాంగ్రెస్ డిమాండ్



పెన్ పవర్ డెస్క్:భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో నెహ్రూ

వివరాలు 2లో..

## చైనా సరిహద్దులు ప్రశాంతంగా ఉన్నాయి.. సంబంధాలు మెరుగుపడ్డాయి




- ఢిల్లీలో భేటీ అయిన భారత, చైనా ప్రత్యేక ప్రతినిధులు
- సరిహద్దుల్లో శాంతి నెలకొనడంపై ఇరు దేశాల హర్షం
- గత ఏడాది నుంచి సంబంధాలు మెరుగుపడ్డాయన్న అజిత్ దోవల్
- మోదీ-జిన్‌పింగ్ భేటీతో మార్గం సుగమమైందన్న చైనా మంత్రి వాంగ్ యీ
- త్వరలో చైనాలో జరగనున్న ఎస్‌సీఓ సదస్సుకు హాజరుకానున్న ప్రధాని మోదీ
- లడక్ ఘర్షణల అనంతరం సాధారణ స్థితికి చేరుకుంటున్న ద్వైపాక్షిక బంధం

పెన్ పవర్ డెస్క్:భారత్, చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు సానుకూల దిశగా పయనిస్తున్నాయి. గత సంవత్సరం అక్టోబర్‌లో సరిహద్దుల్లో సైనిక ప్రతిష్టంభన ముగిసిన నాటి నుంచి ఇరు దేశాల మధ్య శాంతియుత వాతావరణం నెలకొందని, దీనివల్ల రెండు దేశాలూ ప్రయోజనం పొందాయని జాతీయ భద్రతా

వివరాలు 2లో..

## మిమ్మల్ని ప్రాణంగా భావించే ఈ విజయ్ గురించి మీకు బాగా తెలుసు

- 2026 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుపై విజయ్ పూర్తి విశ్వాసం
- మన పార్టీదే అధికారమని కీలక ప్రకటన
- 1967, 1977 ఫలితాలు పునరావృతం అవుతాయని ధీమా



పెన్ పవర్ డెస్క్:తమిళనాడులో 2026లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ అధినేత, ప్రముఖ నటుడు విజయ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఈరోజు ఒక ప్రకటన విడుదల చేశారు. రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేస్తుందని, ప్రజలతో మమేకమైన పార్టీగా నిరూపించుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. 1967, 1977 సంవత్సరాల్లో వచ్చిన చరిత్రాత్మక ఎన్నికల ఫలితాలను 2026లో మళ్లీ చూడబోతున్నామని విజయ్ జోస్యం చెప్పారు. అపారమైన ప్రజాశక్తితో ఈ కలను తాము నిజం

వివరాలు 2లో..

## వివేకా హత్య కేసులో అవినాశ్ రెడ్డే ప్రధాన సూత్రధారి

### సుప్రీంకోర్టులో సునీత న్యాయవాది వాదనలు

- అవినాశ్ బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ
- సుప్రీంకోర్టులో వాడివేడి వాదనలు
- డాక్టర్ సునీత, ఆమె భర్త, సీబీఐ మాజీ అధికారిపై నమోదైన కేసులు కొట్టివేత
- సాక్ష్యాల ధ్వంసం రుజువైందని, నిందితులకు మరణశిక్ష పడొచ్చని కోర్టుకు తెలిపిన సీబీఐ



పెన్ పవర్ డెస్క్:మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణలో భాగంగా సుప్రీంకోర్టులో సంచలన పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ హత్య వెనుక కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డే 'మాస్టర్ మైండ్' అని వివేకా

వివరాలు 2లో..

# ఎడిటర్ వ్యూ

## జగన్ ఇప్పటికీ.. ఎప్పటికీ మిత్రుడే.. అదే కారణం

వైసీపీ అధినేత వైఎస్ జగన్ బీజేపీతో ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకోకపోయినా పరోక్షంగా తన సంబంధాలను కొనసాగిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పెడుతున్న ప్రతి బిల్లుకు వైసీపీ ఆమోదిస్తుంది. అలాగే రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనూ మద్దతు ఇస్తూ వస్తుంది. అధికారంలో లేనప్పుడు, ఉన్నప్పుడు కూడా జగన్ బీజేపీతో సఖ్యతగానే ఉంటూ వస్తున్నారు. బీజేపీ కేంద్ర నాయకత్వానికి కూడా జగన్ పట్ల సానుకూల వైఖరి ఉందంటారు. మరొకవైపు కాంగ్రెస్ కు శత్రువు కావడంతో సహజంగానే తనకు మిత్రుడిగా జగన్ ను బీజేపీ భావిస్తుంది. అందుకే జగన్ పై నమోదయిన అనేక కేసులు నేటికీ ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయని తెలుగుదేశం పార్టీ నేతలు కూడా బహిరంగంగానే ఆరోపిస్తారు.

**ఎన్నిక జరిగితే...**

తాజాగా మరోసారి ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరగనున్నాయి. ఇండి కూటమి ఇంకా తన అభ్యర్థిని ప్రకటించలేదు. ఈ నెల 21వ తేదీన నామినేషన్లకు తుది గడువు కావడంతో ఇండి కూటమి కూడా తమ అభ్యర్థిని బరిలోకి దింపాలని ప్రయత్నిస్తుంది. అయితే వైసీపీకి రాజ్యసభలో ఏడుగురు, లోక్ సభలో నలుగురు సభ్యుల బలం ఉంది. మొత్తం పదకొండు మంది సభ్యులు ఉండటంతో జగన్ సహజంగానే ఈ ఎన్నికల్లో కీలకంగా మారనున్నారు. ఇప్పటికే కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఫోన్ చేసి జగన్ తో మాట్లాడారు. తమకు మద్దతివ్వాలని అభ్యర్థించారు. తాను పార్టీ నేతలతో చర్చించిన తర్వాత నిర్ణయం చెబుతానని జగన్ చెప్పినప్పటికీ నిర్ణయం బీజేపీ వైపు ఉంటుందన్నది అందరికీ తెలిసిందే.

**రాహుల్ పై విమర్శలు**

జగన్ ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కూడా విమర్శలు చేశారు. చంద్రబాబు, రాహుల్ గాంధీ హాట్ లైన్ లో టచ్ లో ఉన్నారంటూ ఆరోపించారు. అలాగే ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జి మాణికం ఠాగూర్ జగన్ పై చేసిన విమర్శలతో పాటు పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కూడా జగన్ కు శత్రువుగా మారడంతో ఆ పార్టీ పక్షాన నిలబడే అవకాశం ఎంత మాత్రం ఉండదు. అందుకే అందులోనూ ఎన్డీఏకు ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో గెలవగల బలం కూడా ఉంది. ఈ నేపథ్యంలో జగన్ బీజేపీని కాదని ఇండి కూటమి వైపు నిలబడే ఛాన్స్ లేదన్నది ఓపెన్ సీక్రెట్. కాకుంటే పార్టీ నేతల అభిప్రాయం తీసుకుని ప్రకటిస్తామని చెప్పడం మాత్రం కేవలం నామమాత్రమేనని అందరికీ తెలిసిందే.

**పదేళ్లకు ముందే...**

2014కు ముందు పార్టీ పెట్టిన తర్వాత బీజేపీ నాయకత్వం నేరుగా జగన్ తో పొత్తు పెట్టుకోవాలని ప్రయత్నించిందన్న ప్రచారం అప్పట్లో బాగానే జరిగింది. అయితే జగన్ ఆ ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించారు. కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి వైసీపీ పార్టీ పెట్టడంతో పాటు తనను పదహారు నెలల పాటు జైలులో ఉంచారన్న కసి ఆయనలో ఇప్పటికీ ఉంది. అందుకే జగన్ నిర్ణయం బీజేపీకే అనుకూలంగా ఉండనుంది. ఏపీ రాజకీయాలను పరిశీలించిన వారికి ఎవరికైనాజగన్ బీజేపీకి మిత్రుడేనని చెబుతారు. రాజకీయ పరిణామాలు ఎలా ఉన్నప్పటికీ జగన్ మాత్రం కాంగ్రెస్ పార్టీ కి అనుకూలంగా ఉండే అవకాశమయితే అసాధ్యమన్నది వాస్తవం. అందువల్ల బీజేపీకి జగన్ ఇప్పుడే కాదు.. ఎప్పటికీ మిత్రుడేనని ఖచ్చితంగా చెప్పాలి.

# విపక్షాల ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తెలుగు తేజం!

ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో విపక్షాల ఇండియా కూటమి తమ అభ్యర్థిని ఖరారు చేసింది. ఎవరూ ఊహించని విధంగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, తెలంగాణకు చెందిన జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి పేరును ఈరోజు అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం కావాలన్న అధికార పక్షం ప్రయత్నాలకు ప్రతిపక్షాలు గండికొట్టినట్టయింది. జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయవ్యవస్థలో విశేషమైన అనుభవం ఉంది. ఆయన 2007 నుంచి 2011 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలు అందించారు. ఆ తర్వాత గోవా లోకాయుక్తగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. న్యాయ వ్యవస్థలో ఉన్నత స్థాయిలో పనిచేసిన తెలుగు వ్యక్తిని ప్రతిపక్షాలు తమ అభ్యర్థిగా ఎంపిక చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే అధికార ఎన్డీయే కూటమి తమ అభ్యర్థిగా దక్షిణాదికి చెందిన సీపీ రాధాకృష్ణన్ పేరును ప్రకటించిన విషయం తెలిసిందే. దీనికి బదులుగా ఇండియా కూటమి సైతం దక్షిణాది నుంచే బలమైన అభ్యర్థిని నిలబెట్టాలని నిర్ణయించుకుంది.

ఈ క్రమంలో అనూహ్యంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును తెరపైకి తెచ్చింది. దీంతో ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికల పోరు ఇద్దరు దక్షిణాది నేతల మధ్య ఆసక్తికరంగా మారింది. ఈ ఎంపిక ద్వారా ప్రతిపక్షాలు కేవలం పోటీ ఇవ్వడమే కాకుండా, న్యాయవ్యవస్థకు చెందిన ప్రముఖుడిని బరిలోకి దించి వ్యూహాత్మకంగా వ్యవహరించాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# పీ4 కింద దత్తత.. స్వచ్ఛందమే

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం పేదల కోసమే ఉంటుందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 1,41,977 మంది మార్గదర్శులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి 13,40,697 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నారని ప్రభుత్వం వెల్లడించింది.

**ప్రజారోగ్య పరిరక్షణకు 'సంజీవని'**

ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య పరిరక్షణకు సంబంధించి ముఖ్యమంత్రి ఒక కీలక ప్రకటన చేశారు. ప్రపంచ ప్రఖ్యాత 'బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్' సహకారంతో రాష్ట్రంలో 'సంజీవని' పేరుతో ఒక బృహత్తర ఆరోగ్య పథకాన్ని తీసుకురానున్నట్లు వెల్లడించారు. "ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే ప్రభుత్వ ప్రాధాన్యత. ఇప్పటికే కుప్పంలో గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి డీజీ నెర్వ్ సెంటర్ ఏర్పాటు చేశాం. త్వరలోనే ఈ కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లాకు, ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తాం" అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

**సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట**

ఈ నెలలో ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించామని, పెన్షన్లు, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేశామని సీఎం గుర్తుచేశారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్ల వంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లని, విజన్ 2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తామని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పీ4 ఫౌండేషన్ వైస్ చైర్మన్ కుటుంబరావు, ఎన్నార్టీ చైర్మన్ వేమూరి రవికుమార్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సౌదీ అరేబియాలో ఉన్న ఎన్నారైలు కూడా జూమ్ ద్వారా పాల్గొని పలు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చారు.

# ఆయనకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని టీడీపీ, వైసీపీ, జనసేన, బీఆర్ఎస్ లను కోరుతున్నా

- మొదటి పేజీ తరువాయి

ఏ రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తి కాదని, ఆయన ఒక స్వతంత్ర నిపుణుడని షర్మిల స్పష్టం చేశారు. "ఆయన కాంగ్రెస్ పార్టీ సభ్యుడు కాదు. ఒక సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆయనకు న్యాయ రంగంలో విశేష అనుభవం ఉంది. ఆయన ఎంపికను రాజకీయ కోణంలో చూడవద్దు" అని ఆమె అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో రాజ్యాంగాన్ని పరిరక్షించాలంటే జస్టిస్ సుదర్శన్ రెడ్డి వంటి నిష్పక్షపాత న్యాయ నిపుణులు ఉన్నత పదవుల్లో ఉండటం అవసరమని ఇండియా కూటమి భావిస్తోందని ఆమె పేర్కొన్నారు. పార్టీల మధ్య ఉన్న రాజకీయ విభేదాలను పక్కనపెట్టి, తెలుగు వ్యక్తికి దక్కిన ఈ గౌరవాన్ని నిలబెట్టేందుకు అందరూ కలిసి రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా తెలుగువారి ఐక్యతను చాటాలని షర్మిల సూచించారు.

# సింధు జలాల ఒప్పందం

- మొదటి పేజీ తరువాయి

చారిత్రక తప్పిదానికి పాల్పడ్డారని, తద్వారా దేశ రైతాంగానికి తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. మంగళవారం జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ లైబ్రరీ భవనంలో జరిగిన ఈ సమావేశంలో మోదీ మాట్లాడుతూ, "నెహ్రూ దేశాన్ని ఒకసారి కాదు, రెండుసార్లు విభజించారు. మొదట రాడ్‌క్లిఫ్ లైన్‌తో, ఆ తర్వాత సింధు జలాల ఒప్పందంతో దేశానికి నష్టం చేకూర్చారు" అని వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం కింద సింధు నది జలాల్లో 80 శాతం నీటిని పాకిస్థాన్‌కు ధారాదత్తం చేశారని ఆయన మండిపడ్డారు. ఆ తర్వాత తన కార్యదర్శి వద్ద ఈ ఒప్పందం వల్ల ఎలాంటి ప్రయోజనం కలగలేదని నెహ్రూ స్వయంగా తన తప్పును అంగీకరించారని మోదీ తెలిపారు. ఈ ఒప్పందం పూర్తిగా రైతు వ్యతిరేకమని ఆయన అభివర్ణించారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ చేశారని మోదీ మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచారని విమర్శించారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, తమ ప్రభుత్వం వచ్చాకే వారి అభివృద్ధి మొదలైందని అన్నారు. ఎన్డీయే హయాంలో దేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోందని అన్నారు.

**నెహ్రూను నిందించడం అలవాటుగా మారింది: ప్రియాంక**

ప్రధాని మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ తీవ్రంగా స్పందించారు. 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, తమ బాధ్యతల నుంచి తప్పించుకోవడానికే పదేపదే నెహ్రూను నిందిస్తోందని ఆమె విమర్శించారు. "గతాన్ని పదేపదే తవ్వడం మానేసి, వర్తమానంలో జరుగుతున్న విషయాలపై సమాధానం చెప్పాలి. ఓట్ల దొంగతనం ఆరోపణలపై ఎందుకు మౌనంగా ఉన్నారు? ప్రజలకు జవాబుదారీగా ఉండాలి" అని పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ ప్రియాంక డిమాండ్ చేశారు.

# తాడిపత్రికి వీసా కావాలా?.. ప్రజలు అడ్డుకుంటే నా ఇల్లు రాసిస్తా

- మొదటి పేజీ తరువాయి

జరుగుతున్న అరాచకాలపై సిట్ తో విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విచారణ జరిగితే తాడిపత్రిలో ఎవరు దౌర్జన్యాలు చేస్తున్నారో, ఎవరు అరాచకాలు సృష్టిస్తున్నారో తేలిపోతుందని స్పష్టం చేశారు. తాడిపత్రి ప్రజలు తనను వ్యతిరేకించడం లేదని, గత ఎన్నికల్లో తనకు 80 వేల ఓట్లు వచ్చాయని కేతిరెడ్డి గుర్తుచేశారు. ప్రజలు కనుక తనను నిజంగా అడ్డుకుంటే, తన ఇల్లు రాసిస్తానని, కానీ పోలీసుల సాయంతో టీడీపీ నేతలే ఈ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. జేసీ వర్గీయులు ప్రజల నుంచి అక్రమ వసూళ్లు మానుకోవాలని హితవు పలికారు. హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ తనను తాడిపత్రిలోకి అనుమతించకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# విష ప్రచారాలు ఆపాలి

- మొదటి పేజీ తరువాయి

నిలిచిపోయిన నీరుకొండ ప్రాంతాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి, సమస్యకు గల కారణాలను మీడియాకు వివరించారు. పశ్చిమ బైపాస్ రహదారిపై వంతెన నిర్మాణ సమయంలో తొలగించిన మట్టిని వాగు ప్రవాహానికి అడ్డంగా వదిలేయడమే ప్రస్తుత పరిస్థితికి కారణమని మంత్రి స్పష్టం చేశారు. "నిర్మాణ పనులు జరిగేటప్పుడు వర్షం పడితే గుంతల్లోకి నీళ్లు చేరడం సహజం. అంతమాత్రానికే ఐకానిక్ భవనాలు మునిగిపోయాయని ప్రచారం చేయడం సరికాదు" అని అన్నారు. కేవలం రెండు గ్రామాల పరిధిలోని పొలాల్లోకి మాత్రమే నీరు చేరిందని, మిగిలిన గ్రామాల్లో వర్షం పడిన కొద్ది గంటల్లోనే నీరు వెళ్లిపోయిందని తెలిపారు. కొండవీటి వాగు ప్రవాహానికి ఆటంకంగా ఉన్న మట్టిని తక్షణమే తొలగించాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. వైసీపీ నేతలు ఇలాగే విష ప్రచారాలు కొనసాగిస్తే, వచ్చే ఎన్నికల్లో ఇప్పుడు గెలిచిన 11 స్థానాలు కూడా దక్కవని నారాయణ హెచ్చరించారు. "రాజధాని మునిగిపోతుందని ఆరోపించే వారు ఇక్కడికి వచ్చి వాస్తవ పరిస్థితిని చూడాలి. నోటికి వచ్చినట్లు మాట్లాడితే ప్రజలు సహించరు" అని ఆయన తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

# కోటాలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుకు గ్రీన్ సిగ్నల్

- మొదటి పేజీ తరువాయి

ఆమోదం తెలిపింది. అలాగే.. ఒడిశాలో కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. రూ.8307 కోట్ల వ్యయంతో భువనేశ్వర్ రింగ్‌రోడ్డు నిర్మాణాం చేపట్టానున్నారు.ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం (ఆగస్ట్ 19) డిల్లీలో కేంద్ర కేబినెట్ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది. భేటీ అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. రాజస్థాన్?లోని కోటా-బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్, ఒడిశాలో కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. కోట-బుండి గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని రూ.1507.00 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయడానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చేసిన ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించిందని తెలిపారు.

భారీగా పెరిగిన వాహనాల రద్దీని క్రమబద్ధీకరించడానికి ఒడిశాలో కటక్-భువనేశ్వర్ మధ్య 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ అప్రూవల్ తెలిపిందన్నారు. ఈ ప్రాజెక్ట్ కటక్, భువనేశ్వర్, ఖోర్ధా నగరాల నుండి ట్రాఫిక్‌ను మళ్లించడం ద్వారా ఒడిశా, ఇతర తూర్పు రాష్ట్రాలకు గణనీయమైన ప్రయోజనాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ సరుకు రవాణా సామర్థ్యాన్ని మరింత పెంచుతుందని.. అలాగే ఈ ప్రాంతంలో సామాజిక-ఆర్థిక వృద్ధిని పెంచుతుందని పేర్కొన్నారు.

# వివేకా హత్య కేసులో అవినాశ్ రెడ్డే ప్రధాన సూత్రధారి

- మొదటి పేజీ తరువాయి

కుమార్తె డాక్టర్ సునీత తరఫు న్యాయవాది సిద్ధార్థ్ లూత్రా ధర్మాసనం ముందు తీవ్ర ఆరోపణలు చేశారు. అవినాశ్ రెడ్డి సహా ఇతర నిందితుల బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వాడివేడి వాదనలు జరిగాయి. విచారణ సందర్భంగా సిద్ధార్థ్ లూత్రా వాదనలు వినిపిస్తూ.. నిందితులు సాక్షులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నారని, సాక్ష్యాలను తారుమారు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కుట్రలో భాగంగానే డాక్టర్ సునీత, ఆమె భర్త రాజశేఖర్ రెడ్డి, సీబీఐ మాజీ ఎస్పీ రామ్ సింగ్‌లపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. ఈ కేసులో మరింత లోతైన దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని, అప్పుడే అసలు సూత్రధారులు, పాత్రధారులు బయటకు వస్తారని ఆయన వాదించారు. మరోవైపు, సీబీఐ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో సాక్ష్యాల ధ్వంసం జరిగిందని దర్యాప్తులో స్పష్టంగా నిరూపితమైందని తెలిపారు. మొదట గుండెపోటు అని, ఆ తర్వాత రక్తపు వాంతులని ప్రచారం చేసి హత్యను కప్పిపుచ్చేందుకు అన్ని విధాలా ప్రయత్నించారని వివరించారు. ఈ నేరం తీవ్రతను బట్టి నిందితులకు మరణశిక్ష విధించే అవకాశం కూ డా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం తరఫు న్యాయవాది అహ్మదీ వాదిస్తూ.. నిందితుడు శివశంకర్ రెడ్డి కుమారుడు చైతన్య రెడ్డి, మెడికల్ క్యాంప్ పేరుతో కడప జైలుకు వెళ్లి అప్రూవర్‌గా మారిన దస్తగిరిని బెదిరించారని, ఇందుకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కోర్టుకు తెలిపారు. అన్ని వర్గాల వాదనలు విన్న ధర్మాసనం కీలక తీర్పు వెలువరించింది. చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ డాక్టర్ సునీత, ఆమె భర్త, రామ్ సింగ్‌పై పులివెందుల పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను కొట్టివేసింది. అనంతరం, ఈ కేసులో తదుపరి దర్యాప్తు అవసరమా, నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారించాలా అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని సీబీఐని ఆదేశించింది. ఎంతమంది నిందితుల బెయిల్ రద్దు చేయాలో కూడా తెలియజేయాలని సూచించింది. తదుపరి విచారణను వచ్చే నెల 9వ తేదీకి వాయిదా వేసింది.

# మిమ్మల్ని ప్రాణంగా భావించే ఈ విజయ్ గురించి మీకు బాగా తెలుసు

- మొదటి పేజీ తరువాయి

చేయబోతున్నామని పేర్కొన్నారు. "తమిళ ప్రజలను ప్రాణానికి ప్రాణంగా భావించే ఈ విజయ్ గురించి మీకు బాగా తెలుసు. మన లక్ష్యాన్ని చేరుకోవడానికి ఇక కొన్ని నెలల సమయం మాత్రమే ఉంది" అని ఆయన వ్యాఖ్యానించారు. పార్టీ విజయం కోసం అభిమానులు, యువత, మహిళలు, వృద్ధులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమమే ఏకైక ధ్యేయంగా మనస్సాక్షి ఉన్న ప్రజాపాలన అందిస్తామని హామీ ఇచ్చారు. అధికారమే లక్ష్యంగా ముందుకు సాగి, తమిళ గడ్డపై సరికొత్త ఫలితాన్ని కచ్చితంగా చూపిస్తామని అన్నారు. ఎన్నికలు అనే రాజకీయ యుద్ధంలో గెలుస్తామని, అంతా మంచే జరుగుతుందని, విజయం తథ్యమని విజయ్ తన ప్రకటనలో పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

# చైనా సరిహద్దులు ప్రశాంతంగా ఉన్నాయి.. సంబంధాలు మెరుగుపడ్డాయి

- మొదటి పేజీ తరువాయి

సలహాదారు అజిత్ దోవల్ పేర్కొన్నారు. సరిహద్దు వివాదంపై చర్చించేందుకు ఢిల్లీకి వచ్చిన చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో ఆయన మంగళవారం ప్రత్యేక ప్రతినిధుల స్థాయిలో 24వ విడత చర్చలు జరిపారు. ప్రధాని నరేంద్ర మోదీ చైనా పర్యటనకు కొన్ని రోజుల ముందు ఈ భేటీ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. చైనాలోని టియాన్జిన్‌లో ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనున్న షాంఘై సహకార సంస్థ (%ూజూ%) శిఖరాగ్ర సదస్సుకు ప్రధాని మోదీ హాజరుకానున్నారని దోవల్ ఈ సందర్భంగా ధృవీకరించారు. ఈ నేపథ్యంలో ఈ చర్చలు చాలా కీలకమైనవని ఆయన పేర్కొన్నారు. గత తొమ్మిది నెలలుగా భారత్-చైనా సంబంధాలు మెరుగుపడుతున్నాయని అజిత్ దోవల్ తెలిపారు. "సరిహద్దులు ప్రశాంతంగా ఉన్నాయి. శాంతి, సామరస్యం నెలకొన్నాయి. మన ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడ్డాయి. గత ఏడాది అక్టోబర్‌లో రష్యాలోని కజాన్‌లో ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ భేటీ తర్వాత ఈ కొత్త వాతావరణం ఏర్పడింది. అప్పటి నుంచి ఇరు దేశాలు ఎంతో లబ్ధి పొందాయి" అని దోవల్ వివరించారు.

చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా ఇరు దేశాల సంబంధాల్లో ఎదురైన ఆటుపోట్లు ఎవరికీ మంచివి కావని అన్నారు. గత ఏడాది మోదీ, జిన్‌పింగ్ భేటీ ద్వైపాక్షిక సంబంధాల అభివృద్ధికి సరైన దిశానిర్దేశం చేసిందని, సరిహద్దు సమస్య పరిష్కారానికి ఊతమిచ్చిందని తెలిపారు. "సరిహద్దుల్లో ఇప్పుడు నెలకొన్న స్థిరత్వం మాకు సంతోషాన్ని కలిగిస్తోంది. ప్రధాని మోదీ మా ఆహ్వానం మేరకు ఎస్‌సీఓ సదస్సు కోసం చైనాకు రానుండటాన్ని మేం ఎంతో ముఖ్యమైనదిగా భావిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. 2020 ఏప్రిల్-మే నెలల్లో లడక్‌లోని వాస్తవాధీన రేఖ వద్ద మొదలైన సైనిక ప్రతిష్టంభన, ఆ తర్వాత గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణల కారణంగా ఇరు దేశాల సంబంధాలు ఆరు దశాబ్దాల కనిష్ఠ స్థాయికి పడిపోయిన విషయం తెలిసిందే. 2024 అక్టోబర్ 21న ప్రతిష్టంభనకు తెరపడటంతో, ఆ తర్వాత రెండు రోజులకే మోదీ-జిన్‌పింగ్ కజాన్‌లో సమావేశమై సంబంధాలను సాధారణ స్థితికి తీసుకురావాలని నిర్ణయించారు. తాజా చర్చల్లో సరిహద్దుల్లో నమ్మకాన్ని పెంచే చర్యలపై కూడా దృష్టి సారించినట్లు సమాచారం. ఈ పర్యటన ముగింపులో వాంగ్ యీ ప్రధాని మోదీతోనూ సమావేశం కానున్నారు.



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# కూటమి ప్రభుత్వంతోనే స్వర్ణాంధ్ర సాకారం

## ఏడాదిలోనే హామీలన్నీ అమలు చేశాం – మంత్రి వాసంశెట్టి సుభాష్

**కాజులూరు, పెన్ పవర్, ఆగస్టు 19 :**ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, శక్తి వంచన లేకుండా సేవ చేయడమే తన ధ్యేయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలం జగన్నాథగిరి గ్రామంలో జరిగిన "మన ఊరు – మన సుభాష్" కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.మంత్రి సుభాష్ మాట్లాడుతూ,"గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు. గ్రామాలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది" అని అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన ఏడాది కాలంలోనే నియోజకవర్గానికి రూ.125 కోట్లు నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు కేటాయించి, ప్రాధాన్యత క్రమంలో సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.త్రాగునీటి సమస్య పరిష్కారం

గ్రామస్తులు వేసవిలో త్రాగునీటి సమస్యలపై మంత్రి దృష్టికి తీసుకురాగానే, ఆయన స్పందిస్తూ:

"జల జీవన్ మిషన్" ద్వారా ప్రతి కుటుంబానికి శుద్ధమైన తాగునీరు పుష్కలంగా అందేలా చర్యలు తీసుకుంటున్నాం.ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.అభివృద్ధి – సంక్షేమం సమ ప్రాధాన్యత,మంత్రి సుభాష్ మాట్లాడుతూ,గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అభివృద్ధి –సంక్షేమానికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఏడాదిలోనే అమలు చేశామని,ప్రజల చేత "మంచి ప్రభుత్వం"గా గుర్తింపు పొందామని తెలిపారు.స్వర్ణాంధ్ర విజన్

రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రేయింబవళ్లు కృషి చేస్తున్నారని సుభాష్ పేర్కొన్నారు."స్వర్ణాంధ్ర" సాధన కోసం భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలవుతాయని చెప్పారు.విస్తృతంగా హాజరు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, కార్యదర్శులు, క్లస్టర్, బూత్ ఇన్‌ఛార్జీలు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ధవళేశ్వరం వద్ద వరద ఉద్ధృతిని

# పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఆగస్ట్ 19:**జిల్లాలో, అదే విధంగా పై ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి నదికి వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నట్లు, ఆమేరకు క్షేత్ర స్థాయిలో పరిశీలన చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. మంగళవారం ఉదయం ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించి, సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానికంగా పరిస్థితిని పరిశీలించిన అనంతరం కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరిలో వరద తాకిడి పెరిగిందని, భద్రాచలం వద్ద మిగులు జలాలను ఎప్పటికప్పుడు విడుదల చేయడంతో ఇక్కడ మొదటి ప్రమాద హెచ్చరిక దిశగా గోదావరి ఉద్ధృతి కొనసాగుతోందని పేర్కొన్నారు. ఈ నెల 21న మొదటి ప్రమాద హెచ్చరికలు జారీ అయ్యే అవకాశముందని, ఆ మేరకు ప్రభుత్వ యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని తెలిపారు. అధికారులు, లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఇప్పటికే పునరావాస కేంద్రాల్లో తగిన ముందస్తు చర్యలు ఏర్పాటు చేయడంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి యాత్రికులకు సూచిస్తూ గోదావరిలో స్నానాలు ఆచరించేవారు లోపలికి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అధికారుల హెచ్చరికలను అనుసరించి అప్రమత్తంగా ఉండాలన్నారు. పై ప్రాంతాల్లో నీటి మట్టం తగ్గుతున్నప్పటికీ యంత్రాంగాన్ని అప్రమత్తంగా ఉంచి, పరిస్థితులకు అనుగుణంగా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట రెవిన్యూ, ఇరిగేషన్, పోలీస్ అధికారులు ఉన్నారు.

# అల్ప పీడనం తో లోతట్టు ప్రాంతాలు అలర్ట్





**జిల్లా రెవెన్యూ అధికారి కొత్త మాధవి**

**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 19:** బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో జోరుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తం కావాలని జిల్లా రెవిన్యూ అధికారి కొత్త మాధవి అన్నారు. మంగళ వారం ముమ్మిడివరం మండల పరిధిలోని లంక ఆఫ్ ఠానేలంక, మామిడి కుదురు మండలం గురజాపు లంక సమీపంలో అప్పనపల్లి కాజు వే పాయింట్, అప్పనపల్లి రేవు ముంపు సంభవించే ప్రభావిత ప్రాంతాలలో ముమ్మిడివరం మండలం రాజు పాలెంలో అక్రమ చేపల చెరువు తవ్వ కాలపై వచ్చిన ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయి పరిశీలన చేస్తూ అధి కారులతో కలిసి పర్యటించి ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించి స్థానికంగా ఉన్న ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావర ణశాఖ, ప్రభుత్వ అధికారులు ఇచ్చే ముందస్తు హెచ్చరికల కనుగుణంగా అన్ని మెలకువ లు ముందస్తు జాగ్రత్త చర్యలు పాటిస్తూ ప్రాణ ఆస్తి నష్టాలను జరక్కుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈరోజు సాయంత్రానికి మొదటి హెచ్చరిక వేలువడే అవకాశం ఉందని కావున పంచాయతీ రాజ్ రెవెన్యూ పోలీస్ అధికారులు 24/7 అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ముంపు ఏర్పడిన పక్షంలో జనజీవనానికి ఇబ్బంది లేకుండా సహాయక చర్యలు చేపట్టాలని స్థానిక అధికారులకు సూచించారు. నివసించే గృహం స్థితిగతులు పరిగణనలో తీసుకొని ఏదైనా ఇబ్బందులు ఉంటే సురక్షి తమైన ఎత్తైన ప్రాంతాలలో తాత్కాలిక నివాసం ఏర్పరచు కోవాలన్నారు. ముంపు ప్రాంతాల నుండి సురక్షిత ప్రాంతాలకు చేరుకునేందుకు బోట్లు ప్రభుత్వ పరంగా ఏర్పా టు చేయడం జరిగిందని, లైఫ్ జాకెట్లు ధరించి బోట్లలో ప్రయా ణించాలని గజ ఈతగాళ్ళు రక్షక భటులు ముంపు ప్రాంతాల లో సహాయ సహకారాలు అంది స్తారన్నారు. కనీస ఆహారం, నివాసం నుండి ఎత్తైన, సురక్షిత ప్రాంతాలకు వెళ్లడానికి మార్గా లను ముం దుగానే తెలుసు కోవాలన్నారు.వరదల సమ యం లో తీసుకోవాల్సిన జాగ్రత్త లపై అవగాహన కల్పించు కోవా లని ప్రభుత్వ విపత్తు నిర్వహణ బృందాల హెచ్చరికలను, ఆదేశా లను ఖచ్చితంగా పాటించాలని సురక్షిత ప్రాంతాలకు వెళ్లమని చెబితే ఆలస్యం చేయకుండా వెళ్లాలన్నారు.వరద నీటిలో నడవడం లేదా వాహనాల్లో వెళ్లడం చాలా ప్రమాదకరమ న్నారు. నదులు, కాలువలు దగ్గరకు వెళ్లవద్దనీ ప్రవాహం ఎంత బలంగా ఉందో అంచనా వేయడం కష్టతరమన్నారు వరద నీటితో కలుషితమైన ఆహారం, నీరు త్రాగవద్దని. బాటిల్డ్ వాటర్ లేదా వేడి చేసి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని లేదా ప్రభుత్వం ద్వారా సరఫరా చేసే నీటిని త్రాగాలని ఆమె స్పష్టం చేశా రు.ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ వరదల వల్ల అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉందని, ఏదైనా అనారోగ్య లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ వైద్యుడిని సంప్రదించడం వంటి చర్యలను పాటించాలన్నారు. ఈ కార్యక్ర మంలో మండల ప్రత్యేక అధికారి ఎన్ వి సత్యనారాయణ తాసిల్దారు సుభాష్ ఎంపీడీవో తాడి ఆచారి స్పెషల్ ఆఫీసర్ ఎస్ మధుసూదన్ ,ఎంఈఓ శ్రీనివాసరావు డి ఎల్ డి వో వేణుగోపాల్ పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వరద హెచ్చరికలతో అధికారులు అప్రమత్తం

**జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**

**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 19:** బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం మూలంగా ఒకవైపు భారీ వర్షాలు మరో వైపు గోదావరి నది పరివా హ ప్రాంతాలలో నుండి ఉధృతంగా వస్తున్న వరద మూలంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాను ఉక్కిరి బిక్కిరి చేస్తున్న నేపథ్యంలో సహాయక చర్యలకు ప్రభుత్వం సమాయత్తమైందని ఎటువంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గోదావరి నది ఉధృతి కారణంగా నది తీర్రాంత గ్రామం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గోదావరి హెడ్ వర్క్స్ ఇంజనీర్లు ను గోదావరి ఏటి గట్టు వెంబడి బలహీన ప్రాంతాలలో ఇసుక బస్తాలు అమర్చి బలహీనంగా ఉన్న గట్లను బలోపేతం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఏటిగట్టు వెంబడి ఎటువంటి గండ్లు పడకుండా అప్రమ త్తంగా అధికారులు వ్యవహ రించాలన్నారు. భారీ వర్షా లు మూలంగా పల్లపు లోతట్టు ప్రాంతాలు జల మయం అయ్యే అవకాశాలు ఉన్నాయని, మరోవైపు గోదావరి వరద ఉధృతి పెరిగితే వీరిని సురక్షిత ప్రాంతాలకు లేదా పునరావాస కేంద్రాలకు ముంపు బాధితులను తరలించేందుకు వీలుగా పడవలు లైఫ్ జాకెట్లతో సహా సిద్ధం చేసుకోవడంతో పాటుగా గజ ఈతగాళ్లను మత్స్య శాఖ సహకారంతో నియమించి పోలీస్ యంత్రాంగం సమన్వ యంతో సహాయక చర్యలకు ఉపక్రమించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అధికారులు లోతట్టు ప్రాంతాలలో ఉంటూ భారీ వర్షాలు, వరద పరిస్థితులను అంచనా వేసి వరద హెచ్చరికలకు అనుగుణం గా సహాయక చర్యలకు సంసిద్ధం కావాలన్నారు. వరద పరిస్థితుల నేప థ్యంలో అవసరమైతే ముంపు బాధితులకు ఆహారం సురక్షితమైన త్రాగునీరు పునరావాస కేంద్రాలలో వసతి వంటి సౌకర్యాలు కల్పనకు అధి కారులు సిద్ధపడాలని సూ చించారు. ఇప్పటికే అమలాపురం కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధి కారులు క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించి ముంపు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్నారని ఆయన వెల్లడించారు గోదావరి నది నీటిమట్టం ప్రవాహస్థాయి వేగం అను గుణంగా మొదటి హెచ్చరిక తో ముంపు బారిన పడే ప్రాంతాలలో అధికార యంత్రాంగం అప్రమత్తం కావాలన్నారు. నది తీరం వెంబడి ఎవరు నదిలో స్నానాలకు వెళ్లరాదని సముద్ర తీరం వెంబడి మత్స్యకారులు సముద్రంపై చేపల వేటకు వెళ్లరాదని ఆయన స్పష్టం చేశారు.



# సామాజిక సేవ - సానా సతీష్ బాబు శైలి









**తాళ్లరేవు, పెన్ పవర్, ఆగస్టు 19:**రాజ్యసభ సభ్యుడు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సానా సతీష్ బాబు పుట్టినరోజు వేడుకలు ఈసారి ఆర్భాటం కాకుండా సేవామయ కార్యక్రమాలతో ప్రత్యేకంగా నిలిచాయి. అభిమానులు, శ్రేయోభిలాషులు ఆయనకు అభినందనలు తెలుపుతూ వృద్ధులు, చిన్నారులు, మహిళలకు తోడ్పాటుగా అనేక కార్యక్రమాలను చేపట్టి మానవీయతకు అద్దం పట్టారు.

తాళ్లరేవు మండలం కోరంగి గ్రామంలోని శ్రీ దుర్గా మల్లేశ్వరి వృద్ధాశ్రమంలో చవ్వాకుల డాక్టర్ బాబు ఆధ్వర్యంలో వృద్ధులకు, బాలికలకు భోజనాలు ఏర్పాటు చేశారు. అంతకుముందు చిన్నారుల చేత పుట్టినరోజు కేక్ కట్ చేయించి వారందరికీ పంపిణీ చేశారు. వృద్ధాశ్రమంలో ఆనందం నింపిన ఈ క్షణాలు హాజరైన ప్రతి ఒక్కరిని కదిలించాయి. వృద్ధులు, చిన్నారులు ఆశీస్సులు అందిస్తూ "సతీష్ బాబు లాంటి నాయకుడు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండి ప్రజలకు సేవ చేయాలి" అని ఆశీర్వదించారు.అలాగే, కాజులూరు మండలం కుయ్యేరు గ్రామానికి చెందిన చవ్వాకుల నారాయణమూర్తి (డాక్టర్ బాబు) మిత్ర బృందం వృద్ధులు, చిన్నారులకు పండ్లు పంపిణీ చేస్తూ ఈ సేవా కార్యక్రమంలో భాగమయ్యారు.

ప్రజలకు చేరువగా ఉండి సహాయం చేయడమే తన పుట్టినరోజు నిజమైన అర్థమని ప్రతిపాదించిన సానా సతీష్ బాబు, మరోసారి తన మానవీయతను చాటుకున్నారు. ప్రజాసేవలోనూ, క్రీడాభివృద్ధిలోనూ, సామాజిక కార్యక్రమాల్లోనూ ఆయన చూపుతున్న చిత్తశుద్ధి తన ప్రత్యేక శైలికి నిదర్శనం అని స్థానికులు ప్రశంసించారు.

# జగ్గంపేటలో రోడ్డెక్కిన ఆటో కార్మికులు





**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 20:** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం వల్ల తమ జీవనోపాధి కోల్పోయమని ఆటో కార్మికులు మంగళవారం జగ్గంపేటలో నిరసన తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి కాకినాడ రోడ్ లో ఉన్న పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. జగ్గంపేట నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం చేపట్టి ఆటో కార్మికులకు న్యాయం చేయాలంటూ నినాదాలు పలికారు. అనంతరం జగ్గంపేట తహసిల్దార్ రమేష్ కి తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆటో కార్మికుల యూనియన్ సభ్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలకు రూ.1500 ఇస్తామన్న పథకాన్ని మొదటగా ఆటో డ్రైవర్ భార్యలకు అమలు చేయాలన్నారు. గత 10 సంవత్సరాలుగా ఆటోను నమ్ముకుని జీవనం సాగిస్తున్నామని, ఉచిత బస్సు పథకం వల్ల తమ జీవనోపాధి కోల్పోయామని ఇప్పటికైనా తమకి న్యాయం చేయాలని కోరారు. అనంతరం అక్కడ నుంచి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వద్దకు చేరుకుని తమ సమస్యలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ కాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 19 :** జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే ఆయన్ను తమ నేత తుమ్మలపల్లి రమేష్ స్ఫూర్తిగా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, కాయల మణికంఠ, బుదిరెడ్డి శ్రీనివాస్, పాలెం బాబీ, అంకం ఓం కృష్ణ, తుమ్మల మనోజ్, గంధం శ్రీను, డ్రిల్ మాస్టారు, అడబాల వీరబాబు, రేవూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేట టీడీపీ అధ్యక్షుడు మణిబాబుకి సత్కారం



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు19:** తెలుగుదేశం పార్టీ జగ్గంపేట మండల అధ్యక్షుడు జీను మణిబాబును మంగళవారం జగ్గంపేట నియోజవర్గ కమ్మ సంఘం ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ సందర్భంగా మణిబాబు మాట్లాడుతూ మండలంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే 2029 ఎన్నికల్లో మళ్లీ కూటమి ప్రభుత్వం విజయం సాధించేందుకు అందరూ కష్టపడి పని చేయాలని అన్నారు. అనంతరం మణిబాబును సత్కరించారు. ఈ కార్యక్రమంలో కురుకూరి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, ఈర్పిన శ్రీను, బొడ్డు గణేష్ రావు, సాయిరాం శ్రీను, కందుల వీరబాబు, కందుల ప్రకాష్, గంగరాజు, దాసరి శ్రీనివాస్, కందుల దుర్గాప్రసాద్, కందుల బుల్లి అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో చార్జీలు అప్పగింత లో కార్యదర్శుల నిర్లక్ష్యం..!

**ఏలూరు జిల్లాలో ఇటీవల గ్రామపంచాయతీ కార్యదర్శుల ప్రమోషన్లు, బదిలీలు జరిగాయి. ఒక పంచాయతీ నుండి బదిలీ అయిన కార్యదర్శి అదే పంచాయతీకి బదిలీ/ప్రమోషన్ పై బాధ్యతలు చేపట్టిన కార్యదర్శికి నిబంధన ప్రకారం 15 రోజుల్లోగా చార్జీ అప్పగించాలి. కానీ బదిలీ/ప్రమోషన్ పొంది బాధ్యతలు చేపట్టిన కార్యదర్శుకి చార్జి అప్పగింతలో వారాలు, నెలల తరబడి చార్జీ అప్పగింత జరగడం లేదు. దీనివల్ల గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చార్జీలు అప్పగింత ఒక ప్రహసనంలా మారిందని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. చార్జీలు అప్పగించే విషయంలో జాప్యం జరిగినా సంబంధించిన అధికారుల పర్యవేక్షణ లేమీ కారణంగా బాధ్యతలు చేపట్టిన కార్యదర్శులు రికార్డులు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.**

- గ్రామ ప్రజలకు తప్పని ఇక్కట్లు
- పట్టించుకోని డివిజన్ స్థాయి అధికారులు




**ఏలూరు ఆగస్టు 18 పెన్ పవర్:** దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం వీరమ్మ కుంట గ్రామపంచాయతీ కార్యదర్శిని సుమారు నెల రోజుల క్రితం బదిలీ చేశారు. అదే గ్రామపంచాయతీకి గణపవరం మండలం నుండి కొత్త కార్యదర్శి బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. బదిలీపై వెళ్లిన కార్యదర్శి ఇప్పటివరకు చార్జి అప్పగించక పోవడంతో పాలనాపరంగా రికార్డుల నిర్వహణలో జాప్యం ఏర్పడుతోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కార్యదర్శుల కాకి చార్జీల అప్పగింత ప్రక్రియ పలు గ్రామపంచాయతీలలో ప్రహసనంగా మారిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీరమ్మ కుంట గ్రామంలో మంచినీటి చెరువులో అనుమతులు లేకుండా చేపల పెంపకం, గడ్డి చాపలు బదులు, పెద్ద పెద్ద చేపలు వేసి వాటికి రసాయనాలు కలిపిన మేత అందిస్తున్నారని, లీజు విషయంలో అధిక మొత్తానికి వన్డే సేల్ పెట్టారని, మంచినీటి చెరువులో చేపల పెంపకం వల్ల త్రాగునీరు కలుషితమవుతుందని పలు ఆరోపణలు వెలువడ్డాయి. లీజు నిర్ణయించే విషయంలో విషయంలో అవకతవకలు జరిగాయని, ఎటువంటి అనుమతులు లేకుండా, లీజు నిర్ణయం జరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు. బదిలీ పై వచ్చిన కార్యదర్శి గత కార్యదర్శి చార్జి అప్పగించకపోవడంతో సర్వేలు, తీర్మానాలు, జమా ఖర్చుల నిర్వహణలో స్తబ్దత ఏర్పడిందననే ప్రచారం జరుగుతోంది. బదిలీపై వెళ్లి చార్జి తీసుకున్న కార్యదర్శి, గత కార్యదర్శి చార్జర్ అప్పగించకపోతే డివిజన్ స్థాయి అధికారికి తెలియజేసి, ఆ అధికారి అనుమతితో చార్జి తీసుకున్న తేదీ నుండి కొత్త రికార్డు లను ప్రారంభించాలి. అటువంటిది ఏది ఈ గ్రామపంచాయతీలో నిర్వహణ జరగలేదు. బదిలీపై వెళ్లిన కార్యదర్శి రికార్డులు అప్పగించినప్పుడు చూద్దాంలే అనే ధోరణిలో కార్యదర్శులు ఉన్నారు. గ్రామంలో మంచినీటి చెరువులో చేపల పెంపకం వన్డే సేల్ నిర్ణయించడంలో ఒకటవకులు జరిగాయని ఆరోపణలు వెలువడ్డాయి. ఈ విషయంలో సమాచారం కోరిన సహ దరఖాస్తుదారులకు రికార్డును అందుబాటులో లేవని సమాధానం వస్తుందని వారు వ్యాఖ్యానిస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని, జిల్లాలో చార్జీల అప్పగింత ప్రహసనాన్నికి ముగింపు పలకాలని పలు గ్రామ పంచాయతీల సిబ్బంది,ప్రజలు కోరుతున్నారు.

# జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు



ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 19:** జగ్గంపేట నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో 16వ నెంబర్ జాతీయ రహదారి గండేపల్లి మండలం మురారి నుండి కిర్లంపూడి మండలం సోమవరం వరకు విస్తరించి ఉందన్నారు. ఈ రహదారి వల్ల మన ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు రోడ్డు గడచిన కాలంలో 30 వేల ప్రమాదాలు జరిగాయని ఆ ప్రమాదాల వల్ల ఐదు వేలకు పైగా ప్రజలు చనిపోయారని ముఖ్యంగా 2003వ సంవత్సరంలో నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణంలో గండేపల్లి వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాన్ని ఒక వ్యక్తి నిలుపుదల చేసినందు వలన అదే వ్యక్తి కుటుంబంలో తర్వాత కాలంలో అదే చోట 11 మంది రోడ్డు ప్రమాదంలో మరణించారని అన్నారు. ముఖ్యంగా జేవిఆర్ సెంటర్లో రోజు ప్రమాదాలను బారిన పడి అనేక మంది చనిపోతున్నారని కొద్ది రోజుల కిందట బలభద్రపురం గ్రామానికి చెందిన వ్యక్తి కూడా చనిపోవడం జరిగిందని, జేవిఆర్ సెంటర్ దాటిన తర్వాత వే బ్రిడ్జి వద్ద అండర్ పాస్ బ్రిడ్జి త్వరీత గతిన పూర్తిచేసి, ప్రమాదాలు నివారించేందుకు నేషనల్ హైవే అథారిటీ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా జగ్గంపేట ఫ్లై ఓవర్ బ్రిడ్జికి అటు ఇటు ఉన్న సర్వీస్ అప్రోచ్ రోడ్లు డబుల్ రోడ్లుగా విస్తరించి ట్రాఫిక్ జామ్ ను తగ్గించాలని అన్నారు. ఈ విషయంపై నేషనల్ హైవే అథారిటీ వారు తక్షణం స్పందించాలని అదేవిధంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కారికి, ముఖ్యమంత్రి చంద్రబాబు కి వినతి పత్రం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, కుంచే తాతాజీ, బద్ది సురేష్, పిలా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం.






**కె గంగవరం పెన్ పవర్ ఆగస్టు 19:** మండల కేంద్రమైన గంగవరం శ్రీముఖ జూనియర్ కాలేజీ ఆవరణలో మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.కె గంగవరం మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచఫోటోగ్రఫీ దినోత్సవం జరిగింది.శ్రీముఖి జూనియర్ కాలేజీ ఆవరణలో ఫోటోగ్రాఫర్ సృష్టికర్త లూయిస్ జాక్సన్ డాగురె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుందూరు ప్రాథమిక వైద్య ఆసుపత్రిలో,రోగులకు,మరియు గంగవరం భవిత (అవసరాలు గల పిల్లల వనరుల) కేంద్రం లో పిల్లలకు రోట్లో పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అధ్యక్షులు పలివెల శ్రీనుబాబు,జిల్లా సభ్యులు అంబటి సుబ్రహ్మణ్యం, సీనియర్ ఫోటోగ్రాఫర్ కె. కనకరత్నం ప్రధాన కార్యదర్శి. మోర్త సంతోష్, ట్రజరర్ శీలం మణికంఠ, గౌరవ అధ్యక్షులు సత్తి బాబు,మండల ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

# వాడపల్లి వెంకన్న ఆలయానికి భక్తుల విరాళం



**ఏడువారాల వెంకన్న ఆలయానికి క్యూ కట్టిన భక్తులు**

**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 19:** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత కలియుగ పుణ్యమూర్తి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం విశిష్ట పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. స్వామివారికి మేల్కొలుపు సేవ, సుప్రభాత సేవ, ఐశ్వర్య లక్ష్మి హెూమం, అలంకరణోత్సవం అర్చక స్వాముల నేతృత్వంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం వసంత మండపంలో అష్టోత్రం నుంచి కళ్యాణం వరకు జరిగిన పూజల్లో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారి దివ్య ప్రసాదం స్వీకరించారు.
ఈ సందర్భంగా భక్తులు విరాళాలు అందజేశారు. కృష్ణా జిల్లా ప్రసాదంపాడు గ్రామానికి చెందిన దార్ల శ్రీనివాస్ సాయిప్రసాద్%–%కుసుమ దంపతులు రూ.52,500, ఒడిశా భువనేశ్వర్‌కు చెందిన దండు సతీష్ వర్మ, దండు హనీష్ వర్మ కుటుంబ సభ్యులతో కలిసి రూ.25,116 విరాళంగా సమర్పించారు.భక్తులను ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించగా, ఆలయ అధికారి నందీశ్వరుడు స్వామివారి చిత్రపటాన్ని బహుమతిగా అందించారు.



## నేడు మండలపరిషద్ సమావేశం

**కపిలేశ్వరపురం పెన్ పవర్ ఆగస్టు 19** .స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి అధ్యక్షతన బుధవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సభకు నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు, అన్ని గ్రామాల ఎంపీటీసీ సభ్యులు,సర్పంచులు పాల్గొంటారన్నారు.

# కోరుమిల్లిలో వైభవంగా శ్రీ గోపాలకృష్ణ స్వామి విగ్రహ ప్రతిష్ఠ......





**కపిలేశ్వరపురం పెన్ పవర్ ఆగస్టు 19** .కపిలేశ్వరపురం మండలం కోరుమిల్లి గ్రామంలోని పవిత్ర పావన గౌతమి గోదావరినదీ తీరాన నూతనంగా నిర్మించిన శ్రీ గోపాలకృష్ణ స్వామివారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన దాత సలాది సుబ్రహ్మణ్యం, సతీమణి వీర వేణి కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో ఈ విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం నిర్వహించబడింది.

అర్చకులు పెదపూడి సీతారామాచార్యుల పర్యవేక్షణలో వేద మంత్రోచ్చారణల మధ్య పూజలు, హోమాలు, ఇతర కైంకర్యాలు తో నిర్వహించారు. అనంతరం స్వామివారి సుధామయ, శిలామయ విగ్రహాలను ప్రతిష్ఠించడం ద్వారా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రతిష్ట అనంతరం గ్రామంలో భారీ అన్నసమారాధన నిర్వహించగా, పరిసర గ్రామాల నుండి వందలాది మంది భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి సలాది వీరబాబు, సుంకర బుజ్జి, శిల్పి పెద్దింశెట్టి వీరబాబు, సుంకర వీరబాబు, పేరాబత్తుల రామకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తోటి డ్రైవర్ కు ఆర్థిక సహాయం చేసిన యూనియన్ సభ్యులు

**అమలాపురం రూరల్, పెన్ పవర్, ఆగష్టు 19:** ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న తోటి డ్రైవర్ కనకాల వెంకటేశ్వరరావు (దొరబాబు) కు అమలాపురం రథసారథి యూనియన్ కమిటి ప్రెసిడెంట్ వాసంశెట్టి సత్యానందం ఆధ్వర్యంలో చికిత్స నిమిత్తం యూనియన్ సభ్యుల ద్వారా సేకరించిన 7500/- ఏడువేల ఐదువందల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది, అలాగే ముమ్మిడివరం మండలం పల్లవారిపాలెం కు చెందిన చికురుమిల్లి శ్రీనివాసరావు (డ్రైవర్)తన సొంత ఖర్చు తో 25 కేజీల రైస్ పేకెట్ అందించడం జరిగింది. ఈ సందర్బంగా కమిటి ప్రెసిడెంట్ సత్యానందం అడిగిన వెంటనే స్పందించి సహాయం చేసిన ప్రతి డ్రైవర్ సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అమలాపురం రథసారథి యూనియన్ కమిటి వైస్ ప్రెసిడెంట్ దంగేటి దుర్గా ప్రసాద్, సెక్రెటరీ మంద దుర్గారావు, ట్రెజరర్ యర్రా నరసింహ స్వామి మరియు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంఘం జెండాలను వెంటనే తొలగించాలి.

- టిడిపి,వైసిపి,జనసేన,బిజెపి పార్టీల అఖిలపక్షం
- గిరిజనేతలకు రక్షణ కల్పించాలి.అఖిలపక్షం




**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగష్టు.19**

పోలవరం నిర్వాసిత రైతుల వ్యవసాయ భూమిలలో ఇటీవల గిరిజన సంఘం నాయకులు భూమిలపై జెండా లు పెట్టారు.ఆ జండాలను తీసివేయాలని,మంగళవారం మండల అఖిలపక్ష పార్టీల నాయకులు వి.ఆర్.పురం మండల తహసీల్దార్,కు వినతిపత్రం అందజేశారు.అనం తరం టిడిపి సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు,నాయకత్వంలో టిడిపి,వైసిపి,జన సేన,బిజెపి పార్టీలకు చెందిన అఖిలపక్షం ప్రతినిధి బృందం వి.ఆర్.పురం మండల తహసీ ల్దార్,ను కలిసి డిమాండ్, లను వివరించారు.గిరిజన సంఘం(సిపిఎం) ఆధ్వర్యంలో లక్ష పదిహేను వేలు ఇచ్చిన భూములపై అక్రమంగా పెట్టిన గిరిజన సంఘం జెండాలను వెంటనే తొలిగించాలని,అక్ర మాలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయ ని,భూ అక్రమాలకు పాల్పడు వద్దని,మండల ప్రతినిధి బృందం కోరారు.భూ అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపర మైన చర్యలు తీసుకుని గిరిజనేతలకు రక్షణ కల్పించాలని,కోరారు.ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా మాజీ ప్రధాన కా ర్యదర్శి పాయం వెంకయ్య వైసిపి నాయకులు జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ, టిడిపి నాయకులు సొసై టీ, చైర్మన్,గొంది చంద్ర య్య, జనసేన మహిళా మండల అధ్యక్షురాలు బాగుల ప్రమీల, బిజెపి మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఉయిక రత్తయ్య,గిరిజ న మోర్చా డివిజన్ నాయకులు సోంది నాగేశ్వర రావు, మాజీ అసెంబ్లీ కో కన్వీనర్,కారం ధారయ్య,వైసీపీ జిల్లా నాయకులు బొడ్డు సత్యనారాయ ణ,వైసీపీ మండల యూత్ లీడర్ మోడెం నరేష్,మండల ఎస్.సి.నాయకులు చీమల కాంతారావు,వైసీపీ మండల నాయకులు పెట్టా రాజు,వైసీపీ మండల నాయకులు మా చర్ల వెంగళరావు, జనసేన మండల కార్యదర్శి బాగుల అంజనరావు,టిడిపి నాయకులు శేఖర్,బొర్రా కామేశ్వరి జిల్లా కార్యదర్శి,జిల్లా నాయకులు కడుపు వెంకటరమణ,కడుపు రాజు జిల్లా నాయకులు,రైతు కోట్ల అప్పారావు,బొర్రా రాంబాబు, ముత్యాల చక్రపాణి,ముత్యాల ఐపతి,ముత్యాల సత్యనా రాయణ,కాపారపు ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కపిలేశ్వరపురం కాలువలో గుర్తు తెలియని మృతదేహం...





**కపిలేశ్వరపురం పెన్ పవర్ 19.** స్థానిక పెద్ద కాలువ లో గుర్తు తెలియని పురుష మృతదేహం మంగళవారం లభ్యమైంది. మృతుడు వయస్సు సుమారు 50%-%55 సంవత్సరాల మధ్య ఉంటుందని అంగర పోలీసులు అంచనా వేశారు. గ్రామ విఆర్ఓ సాకా సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అంగర ఎస్ఐ హరీష్ కుమార్ సంఘటనా స్థలానికి సిబ్బంది తో వచ్చి చేరుకుని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని మండపేట ఏరియా ఆసుపత్రి కి తరలించారు.గల్లంతయిన వ్యక్తుల బంధువులు ఎవరైనా ఉంటే అంగర పోలీసులను సంప్రదించవలసిందిగా కేసు నమోదు చేశారు. అనంతరం మృతదేహాన్ని మండపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. గల్లంతైన వ్యక్తుల బంధువులు ఎవరైనా ఉంటే అంగర పోలీసులను సంప్రదించవలసిందిగా ఎస్ఐ జి .హరీష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.



## శివ స్కూల్ పిల్లలకి బుక్స్ అందచేత

**అమలాపురం రూరల్, పెన్ పవర్, ఆగష్టు 19:** అమలాపురం రూరల్ మండలం పేరూరు గ్రామం తాడిగుంట మెరక ఎంపీపీ పాఠశాలలో ఒకటి రెండు తరగతుల విద్యార్థిని, విద్యార్థులకు పెన్సిల్లు రబ్బర్లు ఎరేజరులు. మరియు కాపీ రైట్స్ బుక్స్ అందజేసిన మొరమళ్ళ శివ ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు హెచ్ఎం. శిరీష. టీచర్స్ రవికుమార్. మంగాయమ్మ. కామేశ్వరి. గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు చదువుకుని పిల్లలకి ఏమి కావాలన్నా నేను అడిగిన వెంటనే అందజేస్తానని హెచ్ఎం గారికిటీచర్స్ కి అడిగిన వెంటనే ఏర్పాటు చేస్తాననిశివ హామీ ఇచ్చినారు

# అన్నపనేనివారిగూడెంలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ



**ఏలూరు ఆగస్టు 19 పెన్ పవర్ :**చింతలపూడి నియోజకవర్గం లింగపాలెం మండలం అన్నపనేనివారిగూడెంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, చింతలపూడి మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి ఆంధ్రప్రదేశ్ మహిళల సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్,పీతల సుజాత పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు.

## మండలంలో వరిపంట ముంపుకు గురికాలేదు జిల్లా ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు



**గోకవరం, పెన్ పవర్, ఆగస్టు 19** :మండలంలో గత కొద్దిరోజులగా కురుస్తున్న వర్షాల ప్రభావం వివిధ దశలలో ఉన్న వరి పంటను పరిశీలించేందుకు మంగళవారం జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా. చల్లా వెంకట నరసింహరావు, జిల్లా వనరుల కేంద్రం, కోరుకొండ ఏడిఏ ఎస్. జయరామలక్ష్మి, స్థానిక వ్యవసాయ అధికారి రాజేశ్వరి లతో కలిసి తంటికొండ గ్రామంలోని వరి పొలాలను సందర్శించారు. పాక్షికంగా నీట మునిగిన వరి చేలను గమనించి, చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను రైతులకు సూచించారు.శాస్త్రవేత్త డాక్టర్ నరసింహ రావు మాట్లాడుతూ, ప్రస్తుతం వర్షపాతం సాధారణ స్థితిలోనే వున్నదనీ, ఎక్కడా పంట ముంపుకి గురి కాలేదన్నారు. ఈ వర్షాలు పంట ఎదుగుదలకు దోహదం చేయడమేకాక, కొన్ని ఆకు ముడత, ఆకునల్లి పురుగులు ఈ వర్షాలకు కొట్టుకు పోయాయన్నారు. రైతులు ఆందోళన చెందవద్దన్నారు.

పంట తాత్కాలికంగా ముంపునకు గురి అయినప్పటికీ, వెంటనే నీరు బయటకు పోయే పరిస్థితి ఉందన్నారు. పల్లపు ప్రాంతాలలో వరి పంట ఊడ్చిన దశ నుండి పిలకలు దశలో నీట ముంపుకు గురికావడం జరిగిందని, ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసిన ఎంటియు 1318, పిఎల్ఏ 1100, ఎంటియు 1262, స్వర్ణ , సంపద స్వర్ణ, ఎంటియు 1061,ఎం.టి.యు 1064 రకాలు ఐదు రోజుల వరకు ముంపును తట్టుకుంటాయని పంట ఊడ్చిన వెంటనే నీట మునిగి మొక్కలు చనిపోయిన ఎడల మనియాదలు చేసుకోవాలని డాక్టర్ నరసింహారావు తెలిపారు.

ఈ వాతావరణంలో ఆశించే తెగుళ్ళ నివారణకు, లీటరు నీటికి 1 గ్రా. కార్బెన్డిజిమ్ లేదా 2 గ్రా కార్బెన్డిజిమ్ , మాంకోజెబ్ కలిపి పిచికారీ చేసుకోవాలి.

పిలకల దశలో సాధారణ రకాలు 5 రోజుల వరకు ముంపును తట్టుకుంటాయని. ఎం టి యు 1318, ఎం.టి.యు 1064, పి.ఎల్.ఎ 1100 వంటి రకాలు వారం రోజుల వరకు మునకను తట్టుకుంటాయని అలాగే ఆకులు పైకి కనిపిస్తూ 30 నుండి 40 సెంటీ మీటర్ల నీరు నిలబడే పల్లపు ప్రాంతల్లోని మధ్యస్థ ముంపుని కూడా తట్టుకుంటాయని, ఎంటియు 1232 రకం 10 నుండి 12 రోజుల పాటు తాత్కాలిక ముంపును కూడా తట్టుకుంటుందని రైతులకు చెప్పారు.పిలకలు కట్టే దశలో నీట మునిగిన వరి పొలం త్వరగా పుంజుకోవడానికి, వీలైనంత్త త్వరగా నీటిని తీసివేసి ఎకరానికి 20 కిలోల యూరియా,10 నుండి 15 కిలోల పొటాష్ అదనంగా వేసుకోవాలని శాస్త్రవేత్త డాక్టర్ నరసింహారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో విఏఏ లు , విఆర్ఓ లు, రైతులు ఉన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం.



**కె గంగవరం పెన్ పవర్ ఆగస్టు 19:**కె గంగవరం మండలం భట్లపాలిక మరియు మసకపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి నిర్వహించారు.ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ సమతుల్య ఎరువులు సిఫార్సు మేరకు వాడకం ద్వారా మేలైన దిగుబడులు పొందవచ్చని అలాగే రైతులందరూ సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించి ఖరీఫ్ -2025 ఈ-పంట నమోదు చేయించుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రక్రుతి వ్యవసాయ డివిజన్ ట్రైనర్ బాబూరావు మాట్లాడుతూ చీడపీడలు నివారణ కొరకు కషాయాల వాడకం ద్వారా ఆరోగ్యాన్ని నిచ్చే పంట పండించాలి అని కోరారు. ఈ సందర్భంగా ఏవో వెంట మసకపల్లి సొసైటీ చైర్మన్ గెద్దం పల్లపురావు, విఏఏ రాజ్కుమార్, విహెచ్ఏ సత్యవేణి మరియు రైతులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఆదరణ పెరుగుతోంది- బిజెపి



**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 19 :**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ జిల్లా పర్యటన సందర్భంగా జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ అధ్యక్షతన మంగళవారం అమలాపురం సత్యనారాయణ విలాస్ లో జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుడిసె దేవానంద్, రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి జయ ప్రకాష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ మాట్లాడుతూ ర్యాలీ సంబంధించిన పూర్తి కార్యాచరణను, చేయవలసిన కార్యక్రమాలను ఈ సందర్భంగా జిల్లా పెద్దలు, నాయకులకు, మండల అధ్యక్షులకు ఇన్చార్జిలకు ప్రధాన కార్యదర్శులకు మరియు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.అడబాల మాట్లాడుతూ ఈ నెల 25న ఉదయం రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అమలాపురం లో ఉదయం బస్టాండ్ సమీపంలో చాయ్ పే చర్చా కార్యక్రమం అనంతరం శోభా యాత్ర (పాదయాత్ర) గడియార స్తంభం మీదుగా ర్యాలీ,కొనసాగుతుందని, అనంతరం బీజేపీ జిల్లా నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం,నిర్వహిస్తారని,తెలిపారు.అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో దేవానంద్ మాట్లాడుతూ వైసీపీ పార్టీ మీద విరుచుకుపడ్డారు. ప్రజాస్వామ్య విలువలు గురించి మీరా మాట్లాడేది అన్నారు. పులివెందుల లో ఎప్పుడైనా స్వేచ్ఛగా ఎన్నికలు జరిగాయా అన్నారు.కూటమి ప్రభుత్వం లో పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలు సేచ్ఛగా జరిగాయి. ఓటర్లు భయం లేకుండా వచ్చి ఓట్లు వేశారన్నారు. రాష్ట్రంలో కూటమికి ఆదరణ పెరుగుతుందన్నారు.రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సారధ్యం అనే పేరుతో చేస్తున్న పర్యటనల్లో అద్భుత స్పందన వస్తుందన్నారు. పార్టీలకతీతంగా ప్రజలందరూ స్వాగతిస్తున్నారు అన్నారు . రమేష్ నాయుడు మాట్లాడుతూ సారధ్యం కార్యక్రమం ద్వారా సమాజానికి ఉపయోగపడిన వారిని కాబోయే తరాలకు పరిచయం చేసే విధంగా మాధవ్ చేస్తున్నారన్నారు.రాబోయే రోజుల్లో అమలాపురం లో అద్భుతమైన స్వాగతం పలుకుదాం అని పిలుపునిచ్చారు.రాష్ట్ర అధికార ప్రతినిధి జయప్రకాశ్ మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ బాధ్యతలు స్వీకరించాక అన్ని జిల్లాలలో క్షేత్ర స్థాయిలో పర్యటన చేస్తున్నారు. 25 వ తేదీన అమలాపురం లో పర్యటన చేస్తున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల కలిగే లాభాలు ప్రజలకు అర్థం అయిందని, గత జగన్ నాయకత్వం లో అరాచక పాలన జరిగింది అని, అనంతరం ప్రజలు విసిగిపోయి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. అమరావతి మునిగి పోతుందని అసత్యం ప్రచారం చేశారు.వాస్తవంగా అమరావతి లో ఎక్కడ మునిగిపోయే పరిస్తితి లేదు. ఎన్నో కంపెనీలు పెట్టుబడి పెట్టడానికి సిద్ధం గా ఉన్నాయి. కానీ వైసీపీ నేతలు పెట్టుబడి పెట్టేవారిని భయపెడుతున్నారన్నారు. ఇక్కడ పెట్టుబడి పెడితే నష్టపోతారు అని వారికి చెబుతున్నారని అన్నారు. ప్రజలు వైసీపీ ని తరిమికొట్టే పరిస్థితి ఏర్పడింది. జగన్ జాతీయ జెండా ను కూడా ఎగర వేయలేని పరిస్థితి ఉంది. వాళ్ళ సొంత మీడియా చానళ్లు ద్వారా అసత్య ప్రచారాలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, జిల్లా ఇన్చార్జి పొట్లూరి రామ్మోహన్, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్, మాజీ జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు, గుంటూరు జిల్లా ఇంచార్జ్ తమనంపూడి రామకృష్ణారెడ్డి, అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ కర్రి చిట్టిబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం,జిల్లా ప్రధాన కార్యదర్శిలు చీకురమెల్లి శ్రీనివాసరావు, సలాది వీరబాబు, కొప్పనాతి దత్తాత్రేయ,అమలాపురం పట్టణ అధ్యక్షులు అయ్యల భాషా, జిల్లా పదాది కారులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# తాటాకిల్లు దగ్ధం.



**కపిలేశ్వరపురం పెన్ పవర్ ఆగస్టు 19 .**స్థానిక సత్యనారాయణపురం లో వి సూర్యనారాయణ తాటాకిల్లు అగ్ని కి ఆహుతి అయింది. గ్యాస్ నుండి మంటలు వ్యాపించి ఇల్లు దగ్ధం అయింది.విషయం తెలుసుకున్న తెలుసుకున్న మండపేట అగ్నిమాపక దళ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు.ఆస్తి నష్టం తెలియవలసి ఉంది.



# రావులపాలెంలో కాంగ్రెస్ పార్టీ కొవ్వొత్తుల ర్యాలీ




**రావులపాలెం పెన్ పవర్ ఆగస్టు 19:**దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో జరుగుతున్న అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తోంది. ఈ క్రమంలో మంగళవారం కొత్తపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ రౌతు ఈశ్వరరావు కాశి ఆధ్వర్యంలో "వోట్ చోర్ – గద్దీ చోడ్" నినాదాలతో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి పరిపాలన వెనుక దొంగ ఓట్ల కుట్రలు ఉన్నాయని, ఆ ప్రక్రియలో ప్రధాని నరేంద్ర మోడీ కీలక పాత్ర పోషిస్తున్నారని ఆరోపించారు. అలాగే ఎన్నికల కమిషనర్ కూడా కేంద్ర ప్రభుత్వానికి సహకరించడం ప్రజాస్వామ్యానికి ముప్పు అని తీవ్రంగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ గ్రంధి శేషగిరిరావు, రావులపాలెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుప్పాల రాంబాబు, కొత్తపేట మండల పార్టీ అధ్యక్షులు పల్లి విజయ్ కుమార్, కోట వాసు, ఊడిమూడి తమ్మిరాజు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కె గంగవరం భవిత కేంద్రంలో సానా సతీష్ బాబు జన్మదిన వేడుకలు.



**కె గంగవరం పెన్ పవర్ ఆగస్టు 19:** రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పుట్టినరోజు సందర్భంగా కె. గంగవరం మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలకు భోజన విందు కూడా ఏర్పాటు చేశారు.కోనసీమ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చుండ్రు వివిఎస్ఎస్ చౌదరి (యండగండి చౌదరి) ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు ఆనందంగా పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రపోతవరం నీటి సంఘం డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ నిడదవోలు సుబ్రహ్మణ్యం,మాజీ జెడ్పిటిసి మరియు మండల పార్టీ అధ్యక్షులు మేడిశెట్టి రవి కుమార్,క్లస్టర్ ఇంచార్జి సలాది రమేష్, క్లస్టర్ ఇంచార్జి మరివాడ సూరిబాబు, సివిల్ కాంట్రాక్టర్ మురజ్జి, సీనియర్ నాయకులు వీరరాఘవులు, కుందురు పిఎసిఎస్ ప్రెసిడెంట్ జగతా రమణ, క్లస్టర్ కోర్డినేటర్ గొడవర్తి రామకృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆనందరావు మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనాల్లో జాగ్రత్తలు తప్పనిసరి



**సీతానగరం, పెన్ పవర్, ఆగస్టు 19:**వినాయక చవితి నిమజ్జన కార్యక్రమాల్లో జాగ్రత్తలు పాటించాలని సీతానగరం మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు వీఆర్వోలకు మండల తాసిల్దార్ అంకం శ్రీనివాస్ ఎంపీడీవో యం. భారతి ఎస్సై డి. రామ్ కూమార్ ఆదేశించారు. మండల వ్యాప్తంగా పలుచోట్ల వినాయక నిమజ్జన కార్యక్రమాల్లో ప్రమాదాల నేపథ్యంలో గ్రామాల్లో విఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తం ఉండాలని చెరువులు, కాలువలు నీటితో నిండి ఉండడంతో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్న పిల్లలను నిమజ్జన కార్యక్రమాలకు దూరంగా ఉంచాలని, యువత జాగ్రత్తలు పాటించాలని తెలిపారు,

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూవినాయక నిమజ్జన ప్రదేశాల్లో భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. రహదారి మార్గంలో ఉన్న ఇరువైపులా వినాయకుని విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రదేశాలను భద్రతాపరమైన ఏర్పాట్లపై గ్రామాల్లో ఉన్న విఆర్వోలు రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు పరీక్షించాలని భారీ వర్షాల కారణంగా గొదావరి నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్నందున ఇరువైపులా నిమజ్జనం చేసే ప్రదేశాల్లో తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇతర విభాగాల సమన్వయంతో నిమజ్జన ప్రదేశాల్లో లైటింగ్, క్రేన్లు, ఈతగాళ్లు, లైవ్ బోట్స్, అంబులెన్స్ తదితర వాటిని, అవసరమగు సిబ్బందిని ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఊరేగింపు మార్గంలో విద్యుత్ లైన్లపై జాగ్రత్త వహించాలని, ట్రాఫిక్ అంతరాయం కలిగించకుండా క్రమపద్ధతిలో ఒకేవైపు ఊరేగింపు కొనసాగాలన్నారు. ఊరేగింపు సమయంలో డిజెలను పరిమితికి మించిన శబ్దంతో వినియోగించరాదని స్పష్టం చేశారు. వరదల కారణంగా వాగులు, కాలువలు, నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున వినాయక విగ్రహాలను స్వతహాగా నిమజ్జనం చేయరాదన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు,

# ప్రమాదభరితంగా వంతెనపై గుంతలు



**గోకవరం, పెన్ పవర్, ఆగస్టు 19 :** రాజమహేంద్రవరం విజయనగరం జాతీయ రహదారిపై కోరుకొండ మండలం బూరుగుపూడి మండల కేంద్రం గోకవరం మధ్య ప్రయాణం పలుచోట్ల వాహనదారులపాలిట ప్రమాదభరితంగా మారింది.అయ్యన్నగళ్ళు సమీపంలో ఏడాది క్రితం రోడ్డు కొంతమేర కృంగిపోగా మరమ్మత్తులు చేశారు.అయినప్పటికీ మరల కృంగిపోవడంతో వాహనాలు అక్కడికి వచ్చేసరికి ఒక్కసారిగా ఒరిగిపోతుండటంతో వాహనచోదకులు భయాందోళనలకు గురవుతున్నారు.గోకవరం మండలం బావాజీపేట గ్రామసమీపంలోని పోలవరం కాలువ వంతెనపై గుంతలు పడి ఊచలు బయటపడి ప్రమాదకంగా మారాయి.వాహనదారులు ఈ గుంతలను తప్పించబోయి ఎదురుగా వచ్చే వాహనాలను ఢీకొని ప్రమాదాలకు గురవుతున్నారు. ఇక్కడ కూడా గతంలో కాంక్రీటుతో గుంతలను పూడ్చినప్పటికీ తిరిగి గుంతలు పడి ఊచలు బయటపడి ప్రమాదకరంగా మారాయి. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో జరిగిన ప్రమాదంలో ఓ చిన్నారి మృత్యువాత పడింది.ఈ గుంతల కారణంగా ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు జాతీయ రహదారికి పటిష్టంగా మరమ్మత్తులు చేపట్టి ప్రమాదాల నుండి కాపాడాలని వాహనదారులు కోరుతున్నారు.

# మెడికల్ క్యాంపు లను సందర్శించిన డిఎం అండ్ హెచ్ఓ కే.వెంకటేశ్వరరావు






**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 19:**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.వెంకటేశ్వరావు తాళ్లపూడి మండలంలోని తాళ్ళపూడి, అన్నదేవరపేట పి.హెచ్.సి ఫరిదిలలోని మెడికల్ క్యాంపులను మంగళవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాలు కారణంగా ప్రజలకు ఏవిధమైన వ్యాధులు సోకకుండా వైద్య సిబ్బంది అంతా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు సేవలు అందించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు ప్రజలకు ఆరోగ్య విషయంలో తగిన సూచనలు సలహాలు ఇస్తూ అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ మెడికల్ క్యాంపుల సందర్శనలో ఆయన వెంట డాక్టర్ ఎస్.హరికా గుప్తా, డా.నవ్యశ్రీ, వైద్య సిబ్బంది ఉన్నారు.

# గంటి పెద్దపేటలో వర్షపు నీటిలో వీదులు -తీవ్ర ఇబ్బందులలో ప్రజలు

**కొత్తపేట,పెన్ పవర్, ఆగస్టు 19 :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం గంటి గ్రామంలోని పెద్దపేటలో వర్షాలు కురిసిన ప్రతిసారి రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. రోడ్లకు ఇరువైపులా నీరు వెళ్లే మార్గం లేకపోవడంతో పాటు, గ్రామంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వర్షపు నీరు వీధుల్లో నిల్వ ఉండిపోతుంది. దీని కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గ్రామ వీధులు మురుగు నీటితో కలిసిపోయి మోకాళ్ల లోతు వరకు నీరు చేరిపోయి,ప్రజల నిత్యావసర రాకపోకలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. చిన్నారులు, మహిళలు, వృద్ధులు నిత్యావసరాలకు బయటకు వెళ్లడమే కష్టసాధ్యమవుతోంది. వర్షపు నీటిలో చెత్త కలిసిపోవడం వల్ల దుర్వాసనతో పాటు దోమల బెడద మరింత ఎక్కువైంది.రాత్రుళ్ళు కంటిమీద కునుకు లేకుండా పోయిందని,దీంతో గ్రామంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ కేసులు అధికమవుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "ప్రతిసారి వర్షం పడితే ఇదే పరిస్థితి, అధికారులు వచ్చి చూసి వెళ్ళిపోతారు కానీ ఎటువంటి శాశ్వత పరిష్కారం చేయడం లేదు. కనీసం ఒక డ్రైనేజీ లైన్, సిమెంట్ రోడ్లు వేసినా మాకు ఉపశమనం లభిస్తుంది" అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పల్లెలు అభివృద్ధి పేరుతో ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రకటించినా గంటి గ్రామం పెద్దపేట మాత్రం మరుగున పడుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. "మా పిల్లలు సకాలంలో పాఠశాలకు వెళ్లలేకపోతున్నారు. రోగాలు విస్తరిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. వెంటనే గ్రామానికి సరైన రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేయాలని" వారు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

స్థానిక ప్రజల విన్నపాలను అధికారులు గమనించి తక్షణ చర్యలు తీసుకుంటే గ్రామ ప్రజలకు ఊరట కలుగుతుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# తాడేపల్లిగూడెం రోడ్లపై బీభత్సం సృష్టించిన దొంగలు

- దొంగల గ్యాంగ్‌కి పోలీసులు చెక్
- మూడు రోజుల్లో కేసును చేదించిన టౌన్ పోలీసులు




**తాడేపల్లిగూడెం , పెన్ పవర్ ఆగస్టు 19:**రాత్రివేళ బస్ స్టాప్ వద్ద ఒంటరిగా బస్సు కోసం ఎదురుచూసే అమాయకులను టార్గెట్ చేసి, "కారు లో కిరాయి తీసుకుని డ్రాప్ చేస్తాం" అంటూ ఎక్కించుకొని దారిలోనే దాడి చేసి డబ్బులు, బంగారు నగలు అపహరిస్తూ హవా చూపించిన దొంగల గ్యాంగ్‌పై తాడేపల్లిగూడెం టౌన్ పోలీసులు గట్టి వలవేసారు. కేవలం మూడు రోజుల వ్యవధిలోనే నిందితులను అదుపులోకి తీసుకుని, సుమారు మూడు లక్షల పదిహేను వేల విలువ గల బంగారు ఆభరణాలు, స్విఫ్ట్ డిజైర్ కారు, దాడికి ఉపయోగించిన చాకు స్వాధీనం చేసుకోవడం సంచలనం రేపింది.

**దారిదోపిడీ డ్రామా ఇలా సాగింది:**

05 ఆగస్టు తెల్లవారుజామున 2.30 గంటలకు ఏలూరు రోడ్డులోని బస్ స్టాండ్ వద్ద బంధకవి మేధా వెంకట సుబ్రహ్మణ్య శర్మ (54) బస్సు కోసం ఎదురుచూస్తుండగా, ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు కారులో వచ్చి "మీరు ఎక్కడికైనా వెళ్ళాలి అయితే డ్రాప్ చేస్తాం" అంటూ ఎక్కించుకున్నారు. కొద్దిసేపటికి వాహనం ఆపి అతనిపై దాడి చేసి మూడువేల ఐదు వందల నగదు, బంగారు చైన్, సాయిబాబు, వెంకటేశ్వరస్వామి ప్రతిమలతో కూడిన రెండు ఉంగరాలు, వైఢూర్య రత్నం ఉన్న మరో ఉంగరం అపహరించారు.

**చట్టం వలలో చిక్కిన నిందితులు**

14 ఆగస్టు మధ్యాహ్నం ఫిర్యాదు నమోదైన వెంటనే పశ్చిమ గోదావరి ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ప్రత్యేక ఆదేశాలపై, డీఎస్పీ డి. విశ్వనాథ్ పర్యవేక్షణలో టౌన్ సీఐ బి. ఆది ప్రసాద్, ఎస్సైలు పి. నాగరాజు, బాదం శ్రీను, సిబ్బంది చాకచక్యంగా విచారణ జరిపారు. చివరకు ఆగస్టు 18న సాయంత్రం 6 గంటలకు తాడేపల్లిగూడెం వాసవి కాలేజీ సమీప ఖాళీ స్థలంలో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు.

**నిందితుల వివరాలు:**

1. కోట జగదీష్ అలియాస్ రూతమ్మ (26, పెంటపాడు)
2. యల్లా సంతోష్ అలియాస్ బన్ని (20, ముద్దాపురం)
3. ఆంద్రు హర్షకుమార్ (24, మొయ్యేరు)

**అభినందనల వర్షం:**

సమయానికి స్పందించి నిందితులను పట్టుకుని దొంగిలించబడిన బంగారు వస్తువులను బాధితుడికి తిరిగి అందించిన పోలీసులపై జిల్లా వ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కేసు దర్యాప్తు, రికవరీలో చూపిన ప్రతిభకు ఇన్స్పెక్టర్ ఆది ప్రసాద్, ఎస్సైలు నాగరాజు, బాదం శ్రీను, పోలీసు సిబ్బందిని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, డీఎస్పీ డి. విశ్వనాథ్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఆర్డీఓ ఆకస్మిక తనిఖీ





**కపిలేశ్వరపురం పెన్ పవర్ 19** .కపిలేశ్వరపురం మండలం లో ఆర్డీవో అఖిల మంగళవారం ఆకస్మికం గా వచ్చి సుడిగాలి పర్యటన చేశారు. కపిలేశ్వరపురం మండలం నల్లూరు గ్రామం జిల్లా పరిషద్ హైస్కూల్ ను రామ్ పరిశీలించి తరగతి గదుల నందు తరగతి గది స్లాబ్ సీలింగ్ చమాయింపును గమనించి వాటిని వెంటనే మరమత్తు పనులు చేయవలసిందిగా ఉపాధ్యాయులను ఆదేశించారు.మధ్యాన్న భోజన పథకం వంట గదులని,సామాగ్రిని పరిశీలించారు. కపిలేశ్వరపురంఇసుక ర్యా%శీ%ప్ నిర్వహణ ను పరిశీలించి రికార్డు తనిఖి చేసియున్నారు. కేదార్లంక గ్రామం నందు వరదల దృష్ట్యా కేదార్లంక పుష్కరాల రేవు,కేదార్లంక ఘాట్ లను పరిశీలించారు . ఆర్ డి.ఓ. వెంట కేదార్లంక సర్పంచ్ ,వీధి వెంకటరెడ్డి మాజీ సర్పంచ్ వై.నాగేశ్వరరావు, తాహసీల్దార్ శ్రీనివాస్, మండల విద్యాశాఖాధికారులు కే తాతారావు, కే విజయ్ కుమార్, వ్యవసాయ ఏవో బి రవి,గ్రామాల రెవిన్యూ అధికారులు, కపిలేశ్వరపురం, కేదార్లంక పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ రద్దుపై ఆవేదన వ్యక్తం చేసిన సర్పంచ్ కరుణాకర్







**రావులపాలెం/కొత్తపేట, పెన్ పవర్, ఆగస్టు19:**డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రావులపాలెం మండలం వెధిరేశ్వరం గ్రామ సర్పంచ్ బొక్క కరుణాకరన్ ఒక విద్యార్థి విషయంలో ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం పెన్షన్ల రీ-వెరిఫికేషన్ పేరుతో నిజమైన అర్హులను కూడా పెన్షన్ నుండి తొలగిస్తోందని ఆయన ఆరోపించారు.వెధిరేశ్వరం గ్రామానికి చెందిన కడలి సత్తిబాబు కుమారుడు నాగసత్యా అనే విద్యార్థి విషయాన్ని ఆయన ప్రస్తావించారు.నాగసత్యా కంటికి లోపం కారణంగా గత ప్రభుత్వంలో ముగ్గురు వైద్యులు పరీక్షించి 75 శాతం వికలాంగత ఉందని ధృవీకరించి, వికలాంగుల పెన్షన్ మంజూరు చేశారు. అయితే తాజాగా జరిగిన రీ-వెరిఫికేషన్‌లో 40 శాతం కంటే తక్కువ ఉందని చూపిస్తూ అతని పెన్షన్‌ను రద్దు చేయడం జరిగిందని తెలిపారు.ఈ విద్యార్థి ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు మానేస్తున్న సమయంలో గ్రామ పెద్దలు ముందుకొచ్చి, వికలాంగుల పెన్షన్ సర్టిఫికేట్‌తో భవిష్యత్తులో చదువు కొనసాగించేందుకు, ఉద్యోగావకాశాలు దక్కేలా సహాయం చేశారని, అయితే ఇప్పుడు పెన్షన్ రద్దు కావడం వల్ల ఆ విద్యార్థి భవిష్యత్తు ప్రశ్నార్థకమైందని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఈ కుటుంబం కూలి పనులతోనే జీవిస్తోంది. తండ్రి విదేశాల్లో కష్టపడి సంపాదించిన డబ్బుతో ఇద్దరు పిల్లలను చదివిస్తున్నా సరిపోవడం లేదు. అలాంటి పరిస్థితుల్లో అర్హత గల విద్యార్థి పెన్షన్ తొలగించడం తీవ్ర అన్యాయం" అని ఆయన తెలిపారు. ఈ నిర్ణయానికి ఎవరు కారణమయ్యారో జిల్లా కలెక్టర్ వారు విచారణ చేసి నిజమైన అర్హులకు మళ్లీ పెన్షన్ మంజూరు చేయాలని సర్పంచ్ బొక్క కరుణాకరన్ ప్రభుత్వాన్ని కోరారు.వికలాంగుల భవిష్యత్తును దెబ్బతీయకుండా నిజమైన అర్హులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# గ్రామాల ప్రజలకు జి.సి.సి.ద్వారా బియ్యం పంపిణీ



**-పంచాయితీ సర్పంచ్,పిట్టా రామారావు**

**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.19:**మండలంలోని చిన్నమట్ట పల్లి గ్రామపంచాయితీ పరిదిలోని గుండుగూడెం,చింతరేవుపల్లి,పత్తిపాక, తుష్టివారిగూడెం తదితర గ్రామాల ప్రజలకు జి.సి.సి. ద్వారా నగదు తీసుకోకుండా బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పంచాయితీ సర్పంచ్,పిట్టా రామారావు మాట్లాడుతూ మండల రైతులు వ్యవసాయ భూములలో వరినాట్లు వేసుకుంటున్న సమయంలో గోదావరి వరదలు రావడం చాలా బాదాకరం అం టూ ఆవేదన వ్యక్తం చేశారు.అక్కడక్కడ రహదారుల పైకి గోదావరి వరదలు రావడంతో రహదారులు దింగ్బదం కా వడంతో వ్యవసా య కూలీలకు వ్యవసాయ కూలీ పనులు లేని పరిస్థితి ఏర్పడింది.గత రెండురోజుల నుండి బారీ వర్షాలు కురుస్తు న్న నేపథ్యంలో వాగులు వంకలు ఉధృతంగా ప్రవహించ డంతో రాకపోకలు నిలిచి పోయాయి.లోతట్టు ప్రాంతంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,కోరారు.ఈ కార్యక్రమంలో పేసా ఉపాధ్యక్షులు కోటం జయరాజు,ఉయిక రవి,కోట్ల బాలరాజు,కోట్ల సత్యనారాయణ, వి.ఆర్.ఓ.వినోద్,వి.ఆర్.ఎ.ప్రసాద్ విద్య కమిటీ చైర్మన్ కోట్ల సత్యనారాయణ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# తాళ్ళపూడి శాఖా గ్రంధాలయంను సందర్శించిన కార్యదర్శి శేఖర్ బాబు



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 19:**శాఖా గ్రంథాలయాల వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం ఏలూరు జిల్లా గ్రంథాలయ సంస్థ నుండి కార్యదర్శి ఎం.శేఖర్ బాబు తాళ్ళపూడి శాఖా గ్రంథాలయంను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని రకాలైనటువంటి రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి చెందారని గ్రంథాలయ పాలకుడు ఏ.నరేష్ తెలిపారు. అదేవిధంగా గ్రంథాలయంలో నూతనంగా నిర్మించిన టాయిలెట్లను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ గ్రంథాలయాన్ని అందరూ ఉపయోగించుకోవాలని, గ్రంథాలయంలో టాయిలెట్స్ ఏర్పాటుచేసిన దాతకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

# శక్తి యాప్ పై అవగాహన కల్పించిన సీఐ

**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు 19 :** శక్తి యాప్స్ మరియు సైబర్ క్రైమ్స్ పై అవగాహన కలిగి ఉండాలని సిఐ బి వెంకటేశ్వరరావు సూచించారు. మంగళవారం స్వర్ణ వారి గూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్వాసితుల మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు సమాచారం ఇవ్వాలని మహిళలకు సూచించారు. కొత్తగా ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే మాకు సమాచారం ఇవ్వాలని అన్నారు. రాత్రి సమయాలలో మహిళలు ఒంటరిగా ప్రయాణం సరి కాదని సూచించారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి ఎస్ఐ వి క్రాంతి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



# తృటిలో తప్పిన పెను ప్రమాదం.



**అమలాపురంరూరల్, పెన్ పవర్, ఆగస్టు:19:** అమలాపురం ఈదరపల్లి బ్రిడ్జి పై రన్నింగ్ లో ఉండగా చక్రం ఊడిపడిన నారాయణ విద్యాసంస్థల బస్సు. విద్యార్థుల ను కాలేజ్ కి తీసుకొస్తుండగా ప్రమాదం. బ్రిడ్జిపై బస్సు చక్రం ఊడి వెళ్లిపోతుంటే హాహాకారాలు చేసిన జట్టు కార్మికులు, అమలాపురంలో మొన్న విద్యానిధి బస్సు. నేడు నారాయణ బస్సులకు ఫిట్నెస్ లేకుండా తిరుగుతున్నా చోద్యం చూస్తున్న జిల్లా రవాణా శాఖ అధికారులు.

# అక్రమాలకు అడ్డుకట్ట.. పల్లెకు ప్రగతి బాట!




**ఏలూరు ఆగస్టు 19 పెన్ పవర్ :** పంచాయతీల్లో జరిగే నిధులు అక్రమాలకు ఇక మీదట తెరపడనుంది. స్వర్ణ పంచాయితీ వెబ్ సైట్ (ఓపెన్ విండో) ను కూటమి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఈనెల 15 నుండి ప్రతి పంచాయతీ నుంచి ఇంటి పన్ను చెల్లింపులు ఆన్ ద్వారా చేపట్టేందుకు కార్యాచరణ పూర్తి చేశారు. ఇప్పటికే ఆయా గ్రామాల పూర్తి వివరాలను 80 శాతం కంప్యూటరీకరించారు. 20 శాతం తప్పొప్పుల సవరణ ప్రక్రియ జరుగుతోంది.

**ఆధార్ నమోదు చేయగానే :**

ఇప్పటివరకు మున్సిపాలిటీలకే పరిమితమైన ఆన్ లైన్ చెల్లింపులు విధానం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు చేరువ కానుంది. ఇంటి నుంచే పన్నులు చెల్లించవచ్చు, రసీదు పొందవచ్చు. కేవలం ఆధార్, చదవాని నెంబరు, గృహ యజమాని పేరు నమోదు చేస్తే, సదరు వ్యక్తి చెల్లించాల్సిన పన్ను మొత్తం బకాయి వివరాలు వెంటనే కనిపిస్తాయి.

**నేరుగా పంచాయతీ ఖాతాలోనే జమ**

ఇంటి పన్ను చెల్లించిన వారికి బిల్లు ఇవ్వకపోవడం, దొంగ బిల్లులు అందివ్వడం, పన్ను డబ్బులను పంచాయతీ కార్యదర్శులు దుర్వినియోగం చేయడం వంటివి ఇప్పటివరకు గ్రామాల్లో సాగుతున్న అక్రమాలు. స్వర్ణ పంచాయితీ వెబ్ సైట్ ద్వారా ఇకనుంచి ఆన్ లైన్ లో చెల్లించిన నగదు నేరుగా పంచాయతీ ఖాతాల్లో ఏమవుతుంది. డబ్బులు చెల్లించని వ్యక్తి చదవానికి సంక్షిప్త సందేశం సైతం వస్తుంది.

**పౌర సేవలకూ అవకాశం**

నూతన గృహ నిర్మాణం చేపట్టినా, శిథిలమైన ఇల్లు తొలగించినా, ఇల్లు కొనుగోలు చేసినా, సంబంధిత యజమాని ఆన్ లైన్ లోనే అర్జీలను సమర్పించే అవకాశం ఉంది. ఇంటి పన్ను చెల్లింపులో రాయితీలు పొందాలన్నా, అందుకు అవకాశం కల్పించనున్నారు. జనన, మరణ, వివాహ ధ్రువపత్రాలు పొందేందుకు పోర్టల్ ఉంది. వ్యర్థాలు తొలగింపు, తాగునీటి కోసం అదనపు చెల్లింపు, వంటి సేవలను పొందేందుకు త్వరలో అవకాశం కల్పించనున్నారు.

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం కొత్తపేటలో ఫోటోగ్రాఫర్ల ర్యాలీ




**కొత్తపేట,పెన్ పవర్, ఆగస్టు 19 :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తపేట మండలం ఫోటోగ్రాఫర్ల సంఘం మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ఫోటోగ్రాఫర్లు అందరూ కొత్తపేట మెయిన్ రోడ్డులో ర్యాలీగా చేరి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఫోటోగ్రఫీ ప్రాధాన్యతను తెలియజేస్తూ పలువురు సభ్యులు ప్రసంగించారు.ర్యాలీలో పాల్గొన్న ఫోటోగ్రాఫర్లు తమ కెమెరాలతో ప్రత్యేక క్షణాలను బంధించి ఒకరితో ఒకరు పంచుకున్నారు. కేవలం ఫోటోలు తీయడం మాత్రమే కాకుండా, సమాజంలోని విశేషాలను, సాంస్కృతిక విలువలను, భావోద్వేగాలను సజీవంగా నిలబెట్టేది ఫోటోగ్రఫీ అని వారు పేర్కొన్నారు.ర్యాలీలో పాల్గొన్న ఫోటోగ్రాఫర్లు తమ కెమెరాలతో ప్రత్యేక క్షణాలను బంధించి ఒకరితో ఒకరు పంచుకున్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

# దోమల నిర్మూలనకు గంబూసియా చేపలు దోహదం.





**కిర్లంపూడి, పెన్ పవర్, ఆగస్టు 19:** దోమలు సంతాన ఉత్పత్తి చేసే లార్వాలను నిర్మూలించడానికి గంబూసియా చేపలు ఎంతగానో దోహదపడతాయని కిర్లంపూడి ఎంపీడీఓ బావిశెట్టి హరికృష్ణ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అధిక వర్షపాతం నమోదు కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా రాష్ట్ర ప్రభుత్వం దోమల నిర్మూలించే కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిందన్నారు. దీనిలో భాగంగా దోమల సంతాన ఉత్పత్తి పెరగకుండా నీటి కుంటలలో గంబూసియా చేపలు వదిలిపెట్టే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాంబాబు నాయక్ మాట్లాడుతూ డెంగ్యూ మలేరియా వంటి విషజ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు దోమతెరలు వాడాలని సూచించారు.ప్రజలకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా కాళీ పాత్రల్లోనూ, పాత టైర్లలో నీరు నిల్వలేకుండా చూసుకోవాలని, దోమల సంతతి పెరగకుండా చేసుకోవాలని ప్రజలకు రాంబాబు నాయక్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డి సత్య ప్రసాద్, వైద్యాధికారిణి సాయి హేమాంజలి,వైద్య సిబ్బంది కె, జ్యోతి, వై కె అన్నపూర్ణ, సిహెచ్ రామమూర్తి, అనంతలక్ష్మి, గంగాధర్,గణపతి, నాగరాజు, స్థానిక నాయకులు ఆళ్ళ శ్రీమన్నారాయణ, సరిసే శివ,దాడి గోవిందు,తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడుల్లో 11 మేక పిల్లలు హతం..

- యజమాని ఇంట్లో లేని సమయంలో మేక పిల్లలపై కుక్కల దాడి
- కుక్కల దాడిలో 11 మేక పిల్లలు మృతి



**ఎటపాక ,పెన్ పవర్, ఆగస్టు 19 :** అల్లూరి జిల్లా ఎటపాక మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో వీధి కుక్కల దాడిలో 11 మేక పిల్లలు మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది, వివరాల్లోకి వెళితే లక్ష్మీపురం గ్రామానికి చెందిన బుద్దుల. భద్రయ్య మేకల గుంపులు తీసుకొని అడవికి వెళ్లిన క్రమంలో ఇంటి వద్ద ఉన్న 11 మేక పిల్లలను వీధి కుక్కలు అతికిరాతకంగా కరిచి చంపేశాయి, ఈ ఘటన జరిగిన సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడం వలన కుక్కలు దాడి చేశాయని గ్రామస్తులు తెలియజేశారు, ప్రభుత్వ అధికారులు మేకల కాపరిని ఆదుకోవాలని పలువురు కోరుకుంటున్నారు..

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం





**అంబాజీపేట, పెన్ పవర్ ఆగస్టు19:** సాంస్కృతిక విలువలను, భావోద్వేగాలను సజీవంగా నిలబెట్టే ఫోటోగ్రఫీ అని సిఐ ఆర్. భీమరాజు అన్నారు. ప్రపంచ ఫోటో గ్రాఫీ దినోత్సవాన్ని అంబాజీపేట లో అధ్యక్షులు యనమదల వెంకటరమణ మూర్తి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల ఫోటోగ్రాఫర్స్ %డ% వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహించిన 186వ ఫోటోగ్రఫీ దినోత్సవానికి ముఖ్య అతిథులుగా సీఐ భీమరాజు, ఎస్సై చిరంజీవి పాల్గొన్నారు. ఫోటో గ్రఫీ పతాకాన్ని సిఐ భీమరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటో గ్రఫీ లో తమ కెమెరా లతో ప్రత్యేక క్షణాలను బంధించి తీయడం గొప్ప నైపుణ్య మని అన్నారు. సమాజానికి మీవంతు సహకారాలు అందించాలని సూచించారు. ఎన్ని మంచి చిత్రాలను తీయవచ్చిని వాటిని మరువురానివి గా గుర్తుంటాయని అన్నారు. అందరూ కలిసిఉండాలని మీ వ్యాపార అభివృద్ధి చెందాలని అన్నారు.

ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు గంటా. వెంకటగిరి, సెక్రెటరీ పిల్లి వీర ప్రతాప్, వైస్ ప్రెసిడెంట్ మట్టపర్తి రాము, ట్రెజరీ కొప్పిశెట్టి శ్యామ్, ధన వరప్రసాద్, జాయింట్ సెక్రెటరీ నెల్లి వినోద్ కుమార్, సభ్యులు చిక్కం వెంకటేష్ మండలంలోని ఫోటో గ్రఫీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫీకి వన్నె తెచ్చిన లూయిస్ డాగ్యురే

**తాడేపల్లిగూడెంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ డే**



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్ ఆగస్టు 19 :** ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా తాడేపల్లిగూడెం ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక గోల్డెన్ ఫోటో స్టూడియోలో వేడుకలు ఘనంగా జరిగాయి. బహిరంగంగా ప్రకటించిన మొట్టమొదటి ఫోటోగ్రాఫిక్ ప్రక్రియ దాగ్యురే టైప్ ఆవిష్కరణ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఆగస్టు 19న ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1837లో లూయిస్ దాగ్యురే, జోసెఫ్ నిసెఫోర్ నీప్సేలు అభివృద్ధి చేసిన ఈ ప్రక్రియను 1839 ఆగస్టు 19న ఫ్రెంచ్ ప్రభుత్వం ప్రపంచానికి బహుమతిగా ప్రకటించింది. అప్పటి నుంచి ఫోటోగ్రఫీ మానవ జీవితంలో భాగమై, లక్షలాది కుటుంబాలకు జీవనోపాధిగా మారింది.

**ఫోటోగ్రఫీ వృత్తి – జీవితానికి ఆధారం**

ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు గంగాధర్ మాట్లాడుతూ – "లూయిస్ దాగ్యురే స్ఫూర్తితో ఫోటోగ్రఫీని వృత్తిగా ఎంచుకుని ఈ రోజు ఎంతోమంది జీవనోపాధి పొందుతున్నారు. ఫోటోగ్రాఫర్స్ కుటుంబాల కోసం ఈ వృత్తి ఆసరాగా నిలుస్తోంది" అన్నారు. అసోసియేషన్ కార్యదర్శి అయితం ప్రసాద్ మాట్లాడుతూ – "దాగ్యురే ఆవిష్కరించిన పద్ధతి ఫోటోగ్రఫీకి శాశ్వత వన్నె తెచ్చింది. ఈ వృత్తిలోకి అడుగుపెడుతున్న కొత్త తరం ఫోటోగ్రాఫర్స్‌ను మేము ఎల్లప్పుడూ స్వాగతిస్తాం" అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా చైర్మన్ మరడాని పరుశురాం, తాడేపల్లిగూడెం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంగాధర్, సెక్రెటరీ అయితం ప్రసాద్, ట్రెజరర్ మండ పవన్, వైస్ ప్రెసిడెంట్ పెద్దోజు మురళి, మానేపల్లి భాను ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ పడాల శ్రీను, పూర్వాధ్యక్షులు ఆర్కే కలర్ ల్యాబ్ చిరంజీవి, పిల్ ఫోటో కలర్ ల్యాబ్ శ్రీనివాస్, సుజన స్టూడియో సారాభాయ్, హనుమకొండ సత్యనారాయణ, జానీ, హనుమకొండ దాన సూర్యనారాయణ, సత్య వీడియోస్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటకు నీటి ముంపుకు తీసుకోవలసిన జాగ్రత్తలు

**అంబాజీపేట, పెన్ పవర్, ఆగస్టు,19:** అధిక వర్షాలకు పల్లపు ప్రాంతాలలో వరి పంట ఊడ్చిన దశ నుండి పిలకలు దశలో నీట ముంపుకు గురికావడం జరిగిందని ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసిన ఎం.టి.యు 1318, స్వర్ణ , సంపద స్వర్ణ, ఎం.టి.యు 1061 మరియు ఎం.టి.యు 1064 రకాలు ఐదు రోజుల వరకు ముంపును తట్టుకుంటాయని. పంట ఊడ్చిన వెంటనే నీట మునిగి మొక్కలు చనిపోయిన ఎడల మనేదలు వేసుకోవాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, మారుటేరు ప్రధాన శాస్త్ర వేత్త (వరి) డా. ఎం గిరిజా రాణి, సహ పరిశోధనా సంచాలకులు డా.టి.శ్రీనివాస్ ల సూచనలతో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయాధికారి జె. ధర్మప్రసాద్ అన్నారు. నారుమడి లేక ఎద పద్ధతిలో విత్తిన పొలం నీట మునిగితే నారుమడిలో విత్తనం చల్లిన వెంటనే మూడు కన్నా ఎక్కువ నీట మునిగితే మొలక శాతం గణనీయంగా తగ్గుతుందని మడిలోనుండి నీరు బయటకు తీసి వేసి పొలం ఆరగట్టాలి. నారుమడి పూర్తిగా దెబ్బతిన్న ఎడల అందుబాటులో ఉన్న స్వల్పకాలిక రకాలతో మరలా తిరిగి విత్తుకోవాలన్నారు. విత్తిన ఏడు నుండి 30 రోజుల మధ్యలో నారు అయిదు రోజుల కన్నా ఎక్కువ మునిగితే నారు దెబ్బతినే అవకాశం ఉంది. నీట మునిగిన నారు మడి నుండి వీలైనంత తొందరగా నీటిని బయటకు తీసివేసి, తర్వాత 5 సెంట్ల నారుమడికి 1.0 కిలోల యూరియా, 1 కిలో పొటాష్ వేసుకోవాలన్నారు. . ఈ వాతావరణంలో ఆశించే తెగుళ్ళ నివారణకు లీటరు నీటికి 1.0 గ్రా. కార్బెన్డిజిమ్ లేదా 2.0 గ్రా కార్బెన్డిజిమ్, మాంకోజెబ్ కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. పిలకల దశలో మునిగితే పిలకల దశలో సాధారణ రకాలు 5 రోజుల వరకు ముంపును తట్టుకుంటాయి. అదే ముంపును తట్టుకునే ఎం.టి.యు 1064, పి.ఎల్.ఎ 1100 వంటి రకాలు వారం రోజుల వరకు మునక తట్టుకుంటాయన్నారు. అలాగే ఆకులు పైకి కనిపిస్తూ 30 %-% 40 సెంటీ మీటర్ల నీరు నిలబడే పల్లపు ప్రాంతల్లోని మధ్యస్థ ముంపుని కూడా తట్టుకుంటాయని అదే ఎం.టి.యు 1232 రకం అయితే 10 %-% 12 రోజుల పాటు తాత్కాలిక ముంపును తట్టుకుంటుందని

పిలకలు కట్టే దశలో నీట మునిగిన వరి పొలం త్వరగా పుంజుకో వడానికి, నీటిని తీసివేసి ఎకరానికి 20 కిలోల యూరియా మరియు 10 %-% 15 కిలోల పొటాష్ అదనంగా వేసుకోవాలని అన్నారు.

## మార్వాడీల వల్ల స్థానిక వ్యాపారస్తులకు జీవనోపాధి కరువైంది

**జిల్లా ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు బత్తుల సత్తిబాబు ఆవేదన**

**గోకవరం, పెన్ పవర్, ఆగస్టు 19 :** దేశంలో బడా కంపెనీలను మార్వాడీలు గుప్పెట్లో బంధించారని, దొడ్డి దారిన కంపెనీలు మార్వాడీలకు తక్కువ రేటుకి సరుకును అందించడం వలన తరతరాల నుండి వ్యాపారాన్ని వృత్తిగా చేసుకొని జీవనం కొనసాగిస్తున్న ఆంధ్ర ఆర్యవైశ్యులకు, మిగతా వ్యాపారస్తులకు మార్వాడీల వల్ల ఉపాధి కరువైందని రాజమహేంద్రవరం ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు, మండల వర్తక అధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు బత్తుల సత్తిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అందరు భారతీయులేనని కంపెనీలు మాత్రం ప్రాంతీయత (మార్వాడి) ప్రామాణికంగా చేసుకొని ఇతర రాష్ట్రాలను దెబ్బతీస్తున్నారు.మార్వాడీలకు వస్తున్న వ్యాపార మార్జిన్ స్థానిక వ్యాపారస్తులకు రావడంలేదని తద్వారా, స్థానిక వ్యాపారస్తులు మార్వాడీలతో పోటీ పడలేక వెనుక వెనుకబాటుకు గురికాక తప్పడం లేదన్నారు. ఆంధ్రలో ఇదే పరిస్థితి కొనసాగితే ఎప్పటినుంచో వ్యాపారం జీవనోపాధిగా చేసుకుంటున్న స్థానిక వ్యాపారస్తులు కూలీలుగా మారే ప్రమాదం ఉందన్నారు. మార్వాడీల వల్ల స్థానిక సాంప్రదాయ వ్యాపారం మనుగడకే పెను ప్రమాదని సత్తిబాబు అన్నారు. ఎక్కువ మార్జిన్ తో వ్యాపారం మొదలెడుతున్న మార్వాడీలు పావులకు అద్దెలు పెంచిఇస్తూ , ఇక్కడ సొంతంగా ఆస్తులు పోగేసుకుంటున్నారని, వీరితో స్థానిక వ్యాపారస్తులు అద్దెలు కట్టలేక వ్యాపారాలు వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై జిల్లా వర్తక సంఘం యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. వర్తక సంఘం సంక్షేమం కోసం పోరాటం చేస్తామని బత్తుల సత్తిబాబు అన్నారు.



# ఉపాధి కోల్పోయామంటూ యర్రవరంలో ఆటో కార్మికుల నిరసన.



భుక్తి మార్గం చూపాలని ప్రభుత్వానికి వేడుకోలు.

**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 19:** ఉపాధి కోల్పోయామంటూ యర్రవరం ఆటో కార్మికులు మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో నేషనల్ హైవే 16 వద్దగల బాలాజీ ,వాయుపుత్ర ఆటో యూనియన్ సంఘాలు,ముత్యా శ్రీనివాస్,షేక్ రహీమ్, ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నల్ల రిబన్లు ధరించి సుమారు400వందల ఆటోలు నిలుపుదల చేసి, ఆటో కార్మికులు ఈ నిరసనలో పాల్గొన్నారు.ఆటో కార్మికులకు ప్రభుత్వం న్యాయం చేయాలంటూ,ఆటో కార్మిక కుటుంబాలు రోడ్డున పడకుండా చూడాలంటూ నినాదాలు చేశారు. తమకు న్యాయం చేయాలని ఏలేశ్వరం మండలం తాసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆటో కార్మికులు మాట్లాడుతూ.ప్రభుత్వ స్త్రీ శక్తి లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు వల్ల ఆటో కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నా మని వాపోయారు. ప్రభుత్వంపై ఆధారపడకుండా ఉన్నత చదువులు చదివి కూడా మా కాళ్ళపై మేము నిలబడాలని ఆటో ద్వారా జీవనోపాధి పొందుతున్నా మని అన్నారు. ప్రభుత్వ పథకాలకు మా ఆటో కార్మికులు వ్యతిరేకం కాదని , ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆటో కార్మికులకు న్యాయం జరిగేలా వారి కుటుంబాలు రోడ్డున పడకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఆటో కార్మికులకు భుక్తి మార్గం చూపాలని ప్రభుత్వాన్ని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ల ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## తణుకు మహాసభలకు తాడేపల్లిగూడెం నుంచి

# బయలుదేరిన సిపిఐ శ్రేణులు




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్ ఆగస్టు 19 :**
సిపిఐ పశ్చిమ గోదావరి 27వ జిల్లా మహాసభలు సందర్భంగా తణుకు పట్టణంలో ఈ రోజు నిర్వహిస్తున్న మహా ప్రదర్శన, బహిరంగ సభకు తాడేపల్లిగూడెం నుంచి సిపిఐ శ్రేణులు జెండా ఊపి భారీగా బయలుదేరారు.
ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాలా నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డేగ ప్రభాకర్, తాటిపాక మధు, కే. వెంకటరావు, జిల్లా కార్యదర్శి కొనాల భీమరావు, నెక్కంటి సుబ్బారావు తదితరులు హాజరవుతున్నారని పార్టీ నాయకులు తెలిపారు.
ప్రతినిధుల సభ 20న జిల్లా మహాసభల భాగంగా నేడు (20వ తేదీ బుధవారం) తణుకు సూరాజ్య భవన్‌లో ప్రతినిధుల సభ జరుగనుంది. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు, విశాఖ ఉక్కు పరిరక్షణ, ప్రజా సమస్యలపై పోరాట కార్యాచరణను రూపొందించనున్నట్లు సిపిఐ తాడేపల్లిగూడెం పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు తెలిపారు.
ఈ మహాసభలు కార్మిక, రైతు, ప్రజా సమస్యలపై సిపిఐ దిశానిర్దేశక పోరాటాలకు వేదికవుతాయని నాయకులు స్పష్టం చేశారు.

## 2027 గోదావరి పుష్కరాలపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే బండారు





**కొత్తపేట, పెన్ పవర్, ఆగస్టు19:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలు భవ్యంగా, వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం విస్తృత సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అధ్యక్షత వహించారు.సమీక్షలో నీటిపారుదల శాఖ ఈ.ఈ, జి. శ్రీనివాస్, పీఆర్ ఈ.ఈ పి. రామకృష్ణారెడ్డి, ఆర్అండ్‌బి ఈఈ బి. రాము, ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ ఈఈ సి. హెచ్. ఎన్. వి. కృష్ణారెడ్డి, ఎలక్ట్రికల్ ఈఈ రాంబాబు తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని, వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రాధాన కర్తవ్యమని స్పష్టం చేశారు. పుష్కర ఘాట్ల నిర్మాణం, భక్తులకు తాగునీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, విద్యుత్ సరఫరా, అప్రోచ్ రోడ్ల నిర్మాణం వంటి అంశాలను ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
అలాగే, ప్రతి శాఖ సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని, పుష్కరాల సమయానికి ముందే అన్ని పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రజల సౌకర్యం కోసం శాశ్వత సదుపాయాలు ఏర్పాటు చేయడంపైన కూడా దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే అధికారులకు స్పష్టం చేశారు.ఈసమావేశంలో అధికారులు కూడా తమ విభాగాల తరఫున చేపట్టబోయే పనులపై వివరణ ఇచ్చారు. ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపించి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ప్రధానమంత్రి ఆధ్వర్యంలో కమిటీలలో ఎంపీ పాకకు విశిష్ట స్థానం



**న్యూఢిల్లీ/ తాడేపల్లి గూడెం, పెన్ పవర్ ఆగస్టు 19 :**రాజ్యసభ సభ్యులు, బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు, న్యాయవాది పాక వెంకట సత్యనారాయణకు పార్లమెంటులో కీలకమైన రెండు కమిటీల్లో విశిష్ట స్థానం దక్కింది.
ప్రధానమంత్రి అధ్యక్షతన ఏర్పాటు చేసిన వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ కోసం సంప్రదింపుల కమిటీలో సభ్యునిగా ఎంపీ పాక నియమితులయ్యారు. అదేవిధంగా సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణం మరియు అడవుల స్టాండింగ్ కమిటీలో కూడా సభ్యత్వం దక్కింది.ఒకేసారి రెండు కమిటీల్లో సభ్యునిగా ఎంపిక కావడం విశేషమని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ప్రజల సమస్యల పరిష్కారానికి ఈ నియామకాలు తోడ్పడతాయని అభిప్రాయపడ్డాయి.

# రెడ్‌క్రాస్ సేవలకు తహసిల్దార్ సునీల్‌కుమార్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్ ఆగస్టు 19 :**రెడ్‌క్రాస్ సంస్థకు అమూల్యమైన సేవలు అందించినందుకు తాడేపల్లిగూడెం మండల తాసిల్దార్ ఏం. సునీల్‌కుమార్ రాష్ట్ర స్థాయి అవార్డుతో గౌరవించారు. గత 15వ ఆగస్టు స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు, పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ చే ఆయనకు ఈ అవార్డు ప్రదానం చేశారు.
ఈ సందర్భంగా మండల తాసిల్దార్‌ను ఆఫీసు సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు అభినందించారు. ప్రజా సేవలో భాగంగా రెడ్‌క్రాస్ కార్యక్రమాలను ముందుండి నడిపిస్తూ సామాజిక సేవలో విశేష కృషి చేస్తున్న తాసిల్దార్‌ను సత్కరించడం పట్ల అధికారులు సంతోషం వ్యక్తం చేశారు.

## టిడిపి మండల కన్వీనర్, ప్రధాన కార్యదర్శి భరత్ లను ఘనంగా సత్కరించిన టిడిపి నాయకులు



**గోకవరం, పెన్ పవర్, ఆగస్టు 19 :** గోకవరం మండల టిడిపి కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టిన పిల్లా అర్జున సారధి (చంటిబాబు) , మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్ లను మంగళవారం మండల టిడిపి నాయకులు సాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. మండల టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ జగ్గంపేట అభివృద్ధి ప్రదాత స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నూతన కమిటీని నియమించడం జరిగిందని, నూతన కమిటీకి మా అందరి మద్దతు ఉంటుందన్నారు. నూతన కమిటీ ప్రతి గ్రామంలో స్థానిక నాయకులతో మమేకమై ముందుకు సాగుతున్నారని, ఇది మంచి శుభపరిణామని,రాబోయే కాలంలో పార్టీ బలోపేతానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కష్టించిన ప్రతి ఒక్కరికి పార్టీలో పదవులు దక్కుతాయని ,ఒకరి తర్వాత మరొకరికి అవకాశం వస్తుందన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం సుపరి పాలన అందిస్తుందని, ఇది మంచి ప్రభుత్వమని నాయకులు తెలిపారు. రాబోవు రోజుల్లో టిడిపి పార్టీని మరింత బలోపేతం దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి నాయకులు ,నియోజవర్గ స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో మహిళలు కు రక్షణ కరువు

ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ ధ్వజం



**అల్లవరం, పెన్ పవర్, ఆగష్టు19:**కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని సాక్షాత్తు ఎమ్మెల్యే మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని, కేజీబీవీ ప్రిన్సిపల్ సౌమ్యను వేధింపులకు గురిచేసిన ఆముదాలవలస ఎమ్మెల్యే కోన రవికుమార్ పై మరియు ఆత్మహత్య చేసుకునేలా సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారిపై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ డిమాండ్ చేశారు. ఆముదాలవలస టీడీపీ ఎమ్మెల్యే, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ కూన రవికుమార్ వేధింపులు తాళలేక కేజీబీవీ ప్రిన్సిపల్ సౌమ్య ఆత్మహత్యాయత్నం చేసుకుంది.ఎమ్మెల్యే తనను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారంటూ నాలుగు రోజుల నుంచి మీడియా ముందు వాపోతున్న సౌమ్యని ట్రోల్ చేస్తూ నెగెటివ్‌గా టీడీపీ నేతలు సంబంధిత అకౌంట్లలో పోస్టులు పెట్టడం వల్ల మనస్థాపానికి గురై సౌమ్య ఆత్మహత్యాయత్నం చేసుకొని ఆసుపత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్న సౌమ్యకు న్యాయం చేసి, నిందితులకు చట్ట ప్రకారం శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వైఎస్ఆర్సిపి పార్టీ తరపున సౌమ్యకు న్యాయం జరిగే వరకూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా నశించాలని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని తెలియజేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడవలసిన బాధ్యత కేంద్రం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులు నూరు శాతం హాజరు ఉండాలి





ఏజెన్సీ డిఇఓ మల్లేశ్వరరావు

**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 19:**పాఠశాలలో విద్యార్థుల హాజరు ప్రతిరోజు నూరు శాతం ఉండే విధంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు సూచించారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులను, లెసన్ ప్లాన్స్ ,ఉపాధ్యాయుల డైరీలు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. 66 మంది విద్యార్థులకు గాను 40 మంది మాత్రమే హాజరు కావడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు . ఉపాధ్యాయులు విద్యార్థులు తప్పనిసరిగా లీవ్ హాజరు ఆన్లైన్ చేయవలెనని సూచించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చి వారిని ఏ గ్రేడ్ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. బేస్ లైన్ గ్రేడింగ్స్ ను పరిశీలించి డి గ్రేడ్ విద్యార్థులు ఏ గ్రేడ్ విద్యార్థులుగా మార్చేందుకు 45 రోజులపాటు ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయులు ఉన్నారు.

## కాకినాడ ఈఎస్ఐసి ఆసుపత్రి ఖాళీల భర్తీ



### ఖేలో ఇండియా ప్రాజెక్టుల పూర్తి

### కేంద్ర మంత్రిని కోరిన రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబ

**కాకినాడ స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ ఆగస్టు 19:**
రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు గారు ఈ రోజు కేంద్ర కార్మిక, ఉపాధి, యువజన, క్రీడా వ్యవహారాల మంత్రి డా. మాన్సుఖ్ మాండవియాను న్యూఢిల్లీలో కలిసి ప్రజలకు సంబంధించిన రెండు ముఖ్య అంశాలపై విజ్ఞప్తి చేశారు.
మొదటగా,కాకినాడ ఈఎస్ఐసి ఆసుపత్రిలో సిబ్బంది కొరత సమస్యను ప్రస్తావించారు.500 పడకల సామర్థ్యం గల ఈ ఆసుపత్రిలో మొత్తం 205 పోస్టులు మంజూరైనప్పటికీ, ప్రస్తుతం 88 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆయన తెలిపారు. అంటే దాదాపు 43 శాతం సిబ్బంది కొరత ఉందని వివరించారు. స్పెషలిస్టులు, సీనియర్ రెసిడెంట్లు, నర్సింగ్ ఆఫీసర్లు, టెక్నీషియన్లు వంటి విభాగాల్లో ఖాళీలు ఉండటం వలన రోగులకు సమయానికి సేవలు అందడంలో ఇబ్బందులు ఎదురవు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తూర్పు గోదావరి సహా పరిసర జిల్లాలకు చెందిన 2 లక్షలకుపైగా కార్మికులు,వారి కుటుంబాలు ఈ ఆసుపత్రిపై ఆధారపడి ఉన్నందున, ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇక మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి అవసరాన్ని ప్రస్తావించిన సతీష్ బాబు, రాష్ట్రంలో జాతీయ క్రీడా ప్రావీణ్య కేంద్రాలు (ఎన్సీఈ ) ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఖేలో ఇండియా ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అదనంగా ప్రతి జిల్లాలో కొత్త ఖేలో ఇండియా సెంటర్స్‌ను ఏర్పాటు చేయాలని, రాయలసీమలో ప్రత్యేకంగా కొత్త ఎస్ ఏ ఐ ట్రైనింగ్ సెంటర్ స్థాపించాలని కేంద్ర మంత్రికి ప్రతిపాదనలు సమర్పించారు.“కాకినాడ ఈఎస్ఐసి ఆసుపత్రి కార్మికుల కుటుంబాలకు జీవనాధారం.ఖాళీలు భర్తీ చేస్తే ఆరోగ్య సేవలు మరింత మెరుగు పడతాయి. అదే విధంగా ఖేలో ఇండియా ప్రాజెక్టులు పూర్తయి, కొత్త క్రీడా మౌలిక వసతులు ఏర్పడితే యువత ప్రతిభ వెలుగులోకి వస్తుంది.ఈ రెండు రంగాల్లోనూ కేంద్ర ప్రభుత్వం త్వరిత గతిన చర్యలు తీసుకుంటుందని నమ్ముతున్నాను” అని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు గారు తెలిపారు.

# దోమల నివారణకు గంబుజియా చేపలు






- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి దుర్గారావు దొర

**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 19:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో దోమల సంతానోత్పత్తి నివారణ చర్యల్లో భాగంగా జిల్లాకు
2 లక్షల గంబుజియా చేపలను మత్స్యశాఖ కేటాయించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈనెల 20వ తేదీన ప్రపంచ దోమల దినోత్సవాన్ని పుర స్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చాం బర్లో వరల్డ్ మస్కిటో డే బ్యానర్ ను ఆవిష్కరించారు.ఆడ ఎలాపిలాస్ దోమ ద్వారా మలేరియా వ్యాప్తి చెందుతుందని కనుగొన్న శాస్త్రవేత్త రోనాల్డ్ రాస్ చిత్ర పటానికి అన్ని పీహెచ్సీఎల్ లో ఈ నెల 20వ తేదీన పూల మాలలు అలంకరించి నివాళులర్పిస్తారన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా మలేరియా నివారణ పట్ల ప్రజలందరికీ అవగాహ న కలుగజేయాలని ఆయన సూచించారు .ఈదరపల్లి గ్రామంలో గంబూజియా చేపల విడుదల కార్యక్రమాన్ని లాంచనంగా డిఎం అండ్ హెచ్ ఓ ప్రారంభించారు .జిల్లాలోని 38 పీహెచ్సీ ల పరిధిలో గల 132 గ్రామాలలోని 289 ఆవా సాలలో 2 లక్షల గంబు జయా- చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందన్నారు దోమల లార్వా లను నియం త్రించడానికి గంబూజియా చేపలను నీటి నిల్వ ఉన్న చోట్ల వదలడం అత్యంత ప్రభావవంతమైన పర్యా వరణ అనుకూల పద్ధతి అన్నారు. వీటిని మస్కిటో ఫిష్ అని కూడా అంటారన్నారు.ఇవి దోమల లార్వాలను, ప్యూపాలను తింటూ దోమల సంతానోత్పత్తిని నిరోధిస్తా యన్నారు.దోమల లార్వా శ్వాస తీసుకోవడానికి నీటి ఉపరి తలంపైకి వస్తుందనీ,ఆ సమయంలో గంబూజియా చేపలు వాటిని వేగంగా తినేస్తాయన్నారు. గంబూజియా చేపలు నిల్వ ఉన్న నీటిలో, చెరువులలో, కొలనులలో, కాలువలలో గుంతలలో కూడా సులభంగా జీవించ గలవన్నారు.ఈ చేపలు నీటిలోని ఉష్ణోగ్రత మా ర్పులను కూడా తట్టు కోగలవన్నారు.దోమల వల్ల వచ్చే మలేరియా,డెంగ్యూ, ఫైలేరియా వంటి వ్యాధులను నివారించడంలో ఈ చేపలు చాలా ఉపయోగప డతాయన్నారు. రసాయనాలతో కూడిన స్ప్రేలు లేదా ఫాగింగ్ కంటే ఇది ఖర్చు తక్కువ పర్యావ రణానికి కూడా మంచిద న్నారు. సహజ జలవనరుల లో కంటే, నీరు బయటకు పోని నిల్వ ఉన్న ప్రదేశాల లో వదలడానికి, అనుకూలమన్నారు.ఉదా హరణకు,అలంకరణ కొలనులు, నీటి ట్యాంకులు, నిరుపయోగం గా ఉన్న స్విమ్మింగ్ పూల్స్ లేదా ఇంట్లో చిన్న నీటి తొట్టెలలో వదలాలని. వీటిని నదులు లేదా ప్రవహించే కాలువల్లో వదలకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్ నిర్మల కుమారి, ఎఫ్ డి ఓ గోపాలరావు, మలేరియా అధికారి ఎన్ వెంకటేశ్వరరావు,సబ్ యూనిట్ ఆఫీసర్లు రాజకుమార్ రాజబాబు ఆదినారాయణ వెంకటే శ్వరరావు, బిషప్ ఎన్ వి రామారావు హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ ఘాతుకంతో వ్యక్తి మృతి

## విద్యుత్ షాక్ తో మృతిచెందిన దోమతోటి అంజయ్య..



**టి నరసాపురం,పెన్ పవర్, ఆగస్ట్ 19:** విద్యుత్ ఘాతుకంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొర్రంపాలెం గ్రామానికి చెందిన దోమతోటి అంజియ్య (39)కు వివాహం అయ్యింది ఇద్దరు సంతానం. ప్రతి రోజు పామాయిల్ గెలలు కోసే పనికి వెళు తుంటాడు.ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం బొర్రంపాలెం గ్రామ శివార్లలో గల రైతు పొలంలోకి పామాయిల్ గెలలు కోయడానికి వెళ్ళిన కొద్ది సేపటికి కలపర్తి రమేష్ మృతుని భార్యకు ఫోన్ చేసి పామాయిల్ గెలలు కోస్తుండగా ప్రమాదవశాత్తూ గెలలు కోసే అల్యూమినియం గెడ కత్తి ప్రక్కనే ఉన్న కరెంటు తీగకు తగలడంతో విద్యుత్ ఘాతుకంతో అక్కడిక్కడే మృతి చెందాడు అని చెప్పడంలో వెంటనే కుటుంబ సభ్యులు వెళ్ళి చూడగా అప్పటికే మృతి చెందినట్లు భార్య స్వర్ణ కుమారి ఫిర్యాదుతో ఎస్ ఐ ఎం జయబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలి

జిల్లా కార్యదర్శి సభ్యులు వెంకట్రావు. గుడెల్లి

**టీ నర్సాపురం, పెను పవర్ ఆగస్టు19:** పామాయిల్ గెలలు అల్యూమినియం గెడ సహాయంతో పామాయిల్ గెలలు కోస్తున్నగా కరెంట్ షాక్ తో చనిపోయిన అంజయ్య కుటుంబానికి ప్రభుత్వం పాతిక లక్షల రూపాయలు కరెంటు డిపార్ట్మెంట్ నుండి పాతిక లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలి

పామాయిల్ గెలలు నరుగుతూ కరెంటు వైర్లు తగిలి చనిపోయిన దోమ తోటి అంజయ్య కుటుంబానికి పాతిక లక్షలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు గూడెల్లి వెంకట్రావు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పత్రికలు ఉద్దేశించి మాట్లాడుతూ పామాయిల్ గెల కోతలలో గడచిన నెల రోజులు కాలంలో టీ నర్సాపురం జంగారెడ్డిగూడెం చింతలపూడి నలుగురు గెడ కోతలతో పామాయిల్ గెలలు కోస్తూ చనిపోయారని పామాయిల్ గెలలు ద్వారా పామాయిల్ ఫ్యాక్టరీలకి కోట్లాది రూపాయలు లాభాలు అర్జించి పెట్టే పామాయిల్ గెలల నరికే కార్మికులకు బ్రతుకే దుర్భరంగా మారిందని కోట్లాది రూపాయలు లాభాలను అర్జించే ఫ్యాక్టరీలు గెలలు నరుకుతూ ప్రమాదవశాత్తు కార్మికులు చనిపోతే ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ద్వారా పామాయిల్ గెలలు నరికే కార్మికులకు కనీసం పాతిక లక్షలు రూపాయలు ఫ్యాక్టరీ నుండి నష్టపరిహారం ఇప్పించాలని కరెంటు డిపార్ట్మెంట్ నుంచి మరో పాతిక లక్షల రూపాయలు ప్రమాదవశాత్తు చనిపోయిన కుటుంబాలకు ఎక్స్రేషియ50 లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



- సూపర్ సినియర్స్ లూయిస్ డాగురే ఫోటో %ఙ% వీడియోగ్రాఫర్ల
- సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

**టి.నరసాపురం, పెన్ పవర్, ఆగస్టు 19:** సూపర్సీనియర్స్ లూయిస్ డాగురే ఫోటో %ఙ% వీడియోగ్రాఫర్ల సంక్షేమసంఘం అధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం జరిగింది,,ఈ కార్యక్రమం లో సెక్రటరీ పలగాని ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ మహారాజ్ ఆధ్వర్యంలో జరిగింది, లూయిస్ డాగురే విగ్రహానికి పూలమాల వేసారు,, ఈ సందర్భంగాసెక్రటరీ, వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతు నేటి జ్ఞాపకాలను రేపటి తారాలకు పదిలంగా గుర్తుండేలా చేసేది ఫోటో అని ఆ ఫోటోతీసే కెమెరాని కనిపెట్టిన లూయిస్ డాగురేని స్మరించుకోవడం గొప్ప అనుభూతి అని తెలిపారు,,మా యూనియన్ ఇంతకు ముందు మంచి కార్యక్రమాలు చేసింది, ముందుముందు ఇంకా మంచి కార్యక్రమాలు చేస్తామని తెలిపారు,, ఈ కార్యక్రమంలో భార్గవ్,సత్యనారాయణ,సునీల్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా డ్రైవర్ కు తీవ్ర గాయాలు...

**ఎటపాక ,పెన్ పవర్, ఆగస్టు 19** అల్లూరి జిల్లా ఎటపాక మండల పరిధిలోని గౌరీదేవిపేట గ్రామంలో దమ్ము ట్రాక్టర్ పల్టీ కొట్టి ట్రాక్టర్ డ్రైవర్ కు తీవ్ర గాయాలైన ఘటన మంగళవారం చోటు చేసుకుంది, వివరాల్లోకి వెళ్తే కుటుంబీకులు తెలిపిన సమాచారం మేరకు అదే గ్రామానికి చెందిన రైతు పంట పొలంలో వరి నాట్లు వేయడానికి దమ్ము చేసే క్రమంలో గన్నవరం గ్రామానికి చెందిన మొరంపల్లి విష్ణు అను వ్యక్తి ట్రాక్టర్తో పొలం దమ్ము చేసే క్రమంలో పల్టపడి తీవ్ర గాయాల పాలయ్యాడు, స్థానిక హాస్పిటల్ కి తీసుకెళ్లగా ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్య నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించాలని డాక్టర్ దేవీ నాగ్ సలహా మేరకు భద్రాచలం తరలించారు,డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు.



# ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్ల పరిశీలన



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్టు 19 :** స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దాపురం నియోజక వర్గంలో పర్యటించే అవకాశం ఉన్నందున జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మంగళవారం హెలిప్యాడ్, ప్రజా వేదిక, తదితర ప్రదేశాలను పరిశీలించారు. తొలుత సామర్లకోట ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద గల పూర్ణ కళ్యాణ మండపం, పెద్దాపురం - జి.రాగంపేట రోడ్డులోని హెలీప్యాడ్, అలాగే పెద్దాపురం పట్టణంలోని మానోజీ చెరువు, ఆర్యవైశ్య కల్యాణ మండపం, తదితర ప్రాంతాలను వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 23న స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దాపురంలో పర్యటన అధికారికంగా ఖరారు కావలసి ఉందని, ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అనువైన ప్రదేశాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ నగరపాలక సంస్థ కమీషనర్ భావన, డీఆర్వో వెంకటరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్. మల్లిబాబు, కె. శ్రీరమణి, జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మణరావు, అదనపు ఎస్పీ ఎస్.శ్రీనివాసరావు, డీఎస్పీ డి. శ్రీహరిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్వో కిషోర్ ను ఘనంగా సన్మానించిన వైసీపీ శ్రేణులు.



**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 19:** ఇటీవల కాకినాడ లో స్వతంత్ర దినోత్సవం వేడుకల్లో ఏలేశ్వరం మండలం నుండి ఉత్తమ విఆర్వో అవార్డు అందుకున్న అవసరాల కిషోర్ ను ఏలేశ్వరం వైసీపీ శ్రేణులు మంగళవారం ఘనంగా సన్మానించాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏలేశ్వరం టౌన్ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు,రాష్ట్ర వైసీపీ యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి గోవింద్ ఆధ్వర్యంలో కిషోర్ ను శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఆర్వో అవసరాల కిషోర్ ఉత్తమ సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో మరెన్నో అవార్డులు,రివార్డులు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సుంకర రాంబాబు,సామంతుల సూర్యకుమార్,కోరాడ ప్రసాద్, దళే కిషోర్, వాగు బలరాం,పైలా విజయ్ కుమార్,దేగల చంద్రమౌళి,పేకల జాన్,దత్తి రాజా,లోగీసు శేఖర్,పట్టా సుబ్బారావు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోనసీమలో కొబ్బరి అభివృద్ధి కై చర్చ





**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 19:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి పీచు బొమ్మలు ,కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమలను మరింత అభివృద్ధి చేయడానికి సూక్ష్మ, చిన్న , మధ్య తరహా పరిశ్రమలు శాఖ సహాయ మంత్రి శోభా కారండియాజ్ వారిని ఢిల్లీలో కలవడం జరిగినది.కోనసీమ ప్రాంతంలో కాయిర్ పరిశ్రమల అభివృద్ధి కొరకు చేతి పనుల కార్యకలాపాల అభివృద్ధికి మద్దతు ఇచ్చే కొత్త శిక్షణలు కాయిర్ షోరూమ్ సి ఎఫ్ సి కేంద్రం ద్వారా మార్కెటింగ్ మద్దతు గురించి చర్చించాము. కాయిర్ విషయాలపై వెంటనే స్పందించి కాయిర్ సంబంధించిన అధికారి అడిషనల్ ఇంచార్జ్ అరుణ్ కి ఫోన్ చేసి మంత్రి వెంటనే చెప్పడం, వెళ్లి వెంటనే కలవమని చెప్పడం జరిగింది. మేము కాయిర్ అడిషనల్ ఇంచార్జ్ అరుణ్ ని కలవడం కాయిర్ సంబంధించిన పలు రకాల విషయాలు పై మాట్లాడటం జరిగినది.ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ మహిళా మోర్చా ఆఫీస్ ఇంచార్జీ దీపిక ,అల్లు దుర్గ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# దామనపల్లి గిరిజన జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయుల కొరత..

- తెలుగు నుంచి సైన్స్ వరకు ఏడు సబ్జెక్టులకు టీచర్లు కావాలి..
- ఆగస్టు 25 సాయంత్రం 5 లోపు దరఖాస్తులు సమర్పించాలి..
- రెగ్యులర్,సి.ఆర్.టి ఉపాధ్యాయులకు మాత్రమే అవకాశం..
- ప్రధానోపాధ్యాయులు, సహాయ గిరిజనాధికారులకు ఆదేశాలు...
- రంపచోడవరం డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య..



**దేవీపట్నం,పెన్ పవర్,ఆగస్టు19:**అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం దామనపల్లి గ్రామంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల జూనియర్ కళాశాలలో బోధన సిబ్బంది అవసరం ఏర్పడింది. ప్రస్తుతం ఈ కళాశాలలో ఎం.పి.సి., బైపీసీ కోర్సుల్లో మొత్తం 63 మంది విద్యార్థులు చదువుతున్నారు.అయితే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల కొరత కారణంగా బోధనలో అంతరాయం ఏర్పడుతున్న నేపథ్యంలో అర్హత గల ఉపాధ్యాయుల నుండి ధరఖాస్తులు కోరుతూ గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు సర్క్యులర్ జారీ చేశారు.తెలుగు, ఇంగ్లీష్, బోటనీ, జూవాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, మ్యాథమెటిక్స్ సబ్జెక్టుల్లో ఒక్కో ఉపాధ్యాయుని అవసరం ఉందని పేర్కొన్నారు.అర్హతలు వరుసగా తెలుగు,ఇంగ్లీష్ విభాగాల్లో ఎం.ఏ. బి.ఎడ్(ప్రత్యేక తెలుగు,ఇంగ్లీష్)సైన్స్ విభాగాలకు ఎం.ఎస్‌సి., బి.ఎడ్. అర్హతలు కలిగినవారై ఉండాలని తెలిపారు.రెగ్యులర్ లేదా సి.ఆర్.టి.గా ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న అర్హత కలిగిన ఉపాధ్యాయులు దామనపల్లి జూనియర్ కళాశాలలో పనిచేయాలనే ఆసక్తి ఉంటే తమ బయోడేటా,విద్యార్హతల నకలుతో కూడిన ధరఖాస్తులను రంపచోడవరం గిరిజన సంక్షేమ ఉపసంచాలకుల కార్యాలయానికి ఆగస్టు 25వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు సమర్పించవలసిందిగా సూచించారు.ఈ సమాచారం జిల్లా వ్యాప్తంగా ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు,సహాయ గిరిజన సంక్షేమాధికారులకు చేరవేయాలని ఉపసంచాలకులు ఆదేశించారు.

## ఏలేశ్వరం లో ఆటో ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ల కార్మికుల ధర్నా, నిరసనలు.





**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 19:** ఆటో రంగానికి చెందిన ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్మికులు మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక శ్రీ సాయి దుర్గ భవాని,విజయ దుర్గ భవాని,జై దుర్గ భవాని యూనియన్లు ఓనర్స్ అండ్ వర్కర్స్ ఆటో కార్మికులు ఆధ్వర్యంలో ఆటో కార్మికులు లింగవరం కాలనీ నుండి ర్యాలీగా బయలుదేరి తాసిల్దార్ కార్యాలయానికి చేరుకు న్నారు. కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టిన అనంతరం ఎమ్మార్వో కు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 15 నుండి

కూటమి ప్రభుత్వం మహిళలకు స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం వలన ఆటో కార్మికులకు పని లేకుండా పోయిందని, ఆటో కార్మికులు ఆర్థికంగా దెబ్బతిని కుటుంబాలు పలు ఇబ్బందులకు గురవుతున్నా రన్నారు. ఆటో నడుపుకుంటూ స్వయం ఉపాధి గడుపుకుంటున్నామని, తమకు ఆటో నడపడం తప్ప మరే పని రాదని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఉచిత బస్సు సౌకర్యాలు వల్ల తమకు పని లేక ఆర్థికంగా నష్టపోయి కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితి నాలుగు రోజుల్లోనే ఏర్పడ్డాయి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి లు తమ ఆవేదనను అర్థం చేసుకోవాలన్నారు. అర్ధాంతరంగా ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడకుండా ప్రభుత్వం వారే ఉపాధి మార్గం చూపించాలని అన్నారు. కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల కార్మిక వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కొప్పుల నాగభూషణం, జోగా సత్తిబాబు,కూసి వసంత కుమార్,నీలి నాగేశ్వరరావు,నడికట్ల వెంకన్న, తనకాల శ్రీను, గేసాల ప్రసాద్, పొన్నగంటి కృష్ణ,మాదేపల్లి దొరబాబు,తాతపూడి పెద్ద, దొండపాటి నాగేశ్వరరావు , ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## ఈదరపల్లి పంచాయతీ వద్ద ఉచిత మెడికల్ క్యాంప్



**అమలాపురం రూరల్ పెన్ పవర్ ఆగస్టు 19 :**కిమ్స్ వారి ఆధ్వర్యంలో అమలాపురం మండలం ఈదరపల్లి పంచాయతీలో ఉన్న హరి మనోవికాస కేంద్రంలో ఈరోజు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు.కిమ్స్ డాక్టర్ పి రామకృష్ణ వారి ఆధ్వర్యంలో క్యాంపు జరిగింది ఇందులో భాగంగా చిన్నపిల్లల వైద్యులు చర్మవ్యాధుల చర్మవ్యాధులు ఫిజియోథెరపీ,జనరల్ మెడిసిన్ ఆర్థోపెడిక్ టీం వచ్చి దివ్యాంగుల పిల్లలకు అన్ని రకముల స్పీచ్ ఎం ఆర్ ఆర్తో విభాగాలను పరీక్షించి మందులు ఉచితంగా అందించారు.55 మంది దివ్యాంగుల పిల్లలకు పరీక్షలు నిర్వహించారు... శస్త్ర చికిత్సలు అవసరమైతే దివ్యాంగుల పిల్లలకు ఉచితంగా కిమ్స్ హాస్పిటల్ ఆపరేషన్ చేస్తారని తెలిపారు..

ఈ కార్యక్రమంలో హరి మనోవికాస కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ రాజశేఖర్, డైరెక్టర్ ఎస్ రాజ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు..

## కె గంగవరంలో డిసి చైర్మన్ సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు.



**కె గంగవరం పెన్ పవర్ ఆగస్టు 19:**కె గంగవరం మండలం ఎర్రపోతవరం నీటి సంఘం ప్రెసిడెంట్, డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు నిడదవోలు సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు మంగళవారం కె గంగవరం మండలంలో పార్టీ నాయకులు ఘనంగా జరిపారు.పార్టీ కోసం, ప్రజల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్న సీనియర్ నాయకుడు సుబ్రహ్మణ్యంనీ పార్టీ కార్యకర్తలు, నాయకులు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి, మండల పార్టీ అధ్యక్షులు మేడిశెట్టి రవి కుమార్, క్లస్టర్ ఇంచార్జీలు సలాది రమేష్, మరివాడ సూరిబాబు, సివిల్ కాంట్రాక్టర్ మురజ్జి, సీనియర్ నాయకులు వీరరాఘవులు, కుందూరు సొసైటీ ప్రెసిడెంట్ జగతా రమణ, క్లస్టర్ కోఆర్డినేటర్ గొడవర్తి రామకృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆనందరావు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొండబాబును కలిసిన చైర్మన్ విజయకుమార్





**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 19:**కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండ బాబును మంగళవారం ఆయన స్వగృహంలో ఆంధ్రప్రదేశ్ మాల కోఆపరేటివ్ ఆర్థిక సహకార సంఘం చైర్మన్ డాక్టర్ పెదపూడి విజయకుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు వనమాడి కొండబాబు, మాల కోఆపరేటివ్ ఆర్థిక సహకార సంఘం చైర్మన్ డాక్టర్ పెదపూడి విజయకుమార్‌తో పాటు డైరెక్టర్లు కొల్లాబత్తుల అప్పారావు, దానం లాజర్ బాబు, చెల్లి అశోక్, మద్దా మణిలను సాలువాలతో సత్కరించారు.కూటమి ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఈ సందర్భంగా విస్తృత చర్చ జరిగింది. ముఖ్యంగా విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో దళితులకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలను పరిశీలిస్తూ, భవిష్యత్‌లో చేపట్టవలసిన కార్యక్రమాలపై అభిప్రాయాలు పంచుకున్నారు.ఈ సమావేశంలో సికోటి అప్పలకొండ, బంగారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా కోర్టు ఉద్యోగాల పరీక్షలు

**3వ అదనపు జిల్లా జడ్జి జి. ఆనంది**

**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 19:**కోర్టు ఉద్యోగాల భర్తీ పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జి జి. ఆనంది ఒక ప్రకటనలో తెలిపారు.నేటి నుండి మూడు రోజులపాటు కాకినాడ, రాజమండ్రి, అమలాపురం కేంద్రాల్లో కోర్టు ఉద్యోగాల కోసం ఆన్లైన్ పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. అటెండర్, పిఎస్, ఎగ్జామినర్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితర ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరుకావాల్సి ఉంటుందని పేర్కొన్నారు.పరీక్షలు పూర్తిగా మెరిట్ ఆధారంగానే జరుగుతాయి అని స్పష్టం చేసిన జడ్జి, అభ్యర్థులు ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దని,దళారులను నమ్మ వద్దని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు తమ హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకుని స్వయంగా ఆన్లైన్ పరీక్షలకు హాజరుకావాలని సూచించారు.పరీక్షలు రోజుకు మూడు షిఫ్టుల్లో నిర్వహించబడతాయని తెలిపారు. ఉదయం 7:30 గంటలకు, 11:30 గంటలకు, మధ్యాహ్నం 2:30 గంటలకు పరీక్షలు జరుగుతాయని వివరించారు.“పారదర్శకంగా, మెరిట్ ఉన్నవారినే ఎంపిక చేసే విధానాన్ని కచ్చితంగా అమలు చేస్తాము” అని 3వ అదనపు జిల్లా జడ్జి జి. ఆనంది స్పష్టం చేశారు.

## సంచార జాతుల విముక్తి మహాసభను జయప్రదం చేయండి.



**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 19:** సంచార జాతర విముక్తి కోసం చేతలపెట్టిన మహాసభను జయప్రదం చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు పైల అయ్యప్ప పిలుపునిచ్చారు. స్థానిక లచారావు కాలనీలో బిజెపి శ్రేణులు మంగళవారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. సంచార జాతులు నివాసం ఉంటున్న లచారావ్ కాలనీలో సంచార జాతులు బేడా బుడుగ జంగాల కులస్తులు అందరితోటి బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మచ్చా శివ ప్రసాద్ , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విశ్వనాధపల్లి శ్రీనివాస రాజు,ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షులు సురేష్ లు కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు నెల 30 వ తేదిన విజయవాడ లో జరుగు సంచార,అర్ధ సంచార,విముక్తి జాతుల మహాసభ కు సంచార జాతుల ప్రజలు అందరు రావాలి అని అన్నారు. రాష్ట్ర బీజేపీ పార్టీ సంచార జాతుల బాగుకోసం, వారి అభివృద్ధి కోసం చర్చించడానికి మహాసభ నిర్వహించడం జరుగుతుందని, అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర బీజేపీ విడుదల చేసిన మహాసభ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొర్రెల మందలపై వీధి కుక్కలు దాడి



**-గొర్రెల యజమాని మోడెం నరేష్,**

**వి.ఆర్.పురంపెన్.పవర్.ఆగస్టు.19:** మండలంలోని రేఖపల్లి పంచాయితీ పరిదిలోని గొల్లగూ డెం గ్రామంలో గత రెండు రోజుల నుండి వీధి కుక్కలు గొర్రెల యజమాని గొర్రెల మందపై దాడి చేస్తున్నాయని, మోడెం నరేష్,ఆరోపిస్తున్నారు.వీధి కుక్కల దాడిలో కొన్ని గొర్రెలకు గాయాలు కొన్ని మృతి.చెందాయి.గతంలో అర్ధ రాత్రి సమయంలో వీధికుక్కల దాడిలో ఇరవై ఐదు గొర్రెలు మృతిచెందడం జరిగిందని,తెలిపారు.వీధి కుక్కలు దాడి చేసిన రోజున పంచాయితీ సెక్రెటరీ,తెలపగా తక్షణమే వీధికుక్కలు పట్టుకొని దూర ప్రాంతాలకు తరలించారు. గొర్రెల యజమానులు రాత్రి సమయంలో నిద్ర పోకుండా తమ గొర్రెలను కాపలా కాస్తున్నారు.ఇకనైనా సంబందిత అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని,కోరారు. గొర్రెల యజమానులు మోడెం నరేష్.రైతులు కట్టి బోయిన వినోద్ కుమార్, మోడెం వెంకటేష్.కట్టి బోయిన రాజు మోడెం వీరస్వామి, మోడెం పిచ్చయ్య.తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ యువతకు నైపుణ్యాల శిక్షణ



- ఉపాధి అవకాశాలకై 341 కోట్లు కేటాయింపు
- మాల వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ పెదపూడి విజయకుమార్

**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 19:**రాష్ట్రంలోని ఎస్సీ యువతకు నైపుణ్యాల శిక్షణ, ఉపాధి అవకాశాల కల్పనపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని రాష్ట్ర మాల వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ పెదపూడి విజయకుమార్ తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్‌కు 341 కోట్ల రూపాయలు కేటాయించిందని ఆయన ప్రకటించారు.మంగళవారం కాకినాడ జిల్లాలో పర్యటించిన ఆయన, ఉదయం ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులతో పాటు ఎస్సీ మాల సంక్షేమ సంఘాలు, యువజన సంఘాలతో సమావేశమై కార్యాచరణలపై చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఐదేళ్లలో ఎస్సీ యువతకు ఒక్క ఉపాధి కార్యక్రమం కూడా అమలు చేయలేదని, ఎస్సీ కార్పొరేషన్‌ను పూర్తిగా నిర్వీర్యం చేశారని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం హామీలను నెరవేర్చుతూ ఎస్సీ కార్పొరేషన్‌కు నూతన జవసత్వాలను అందిస్తున్నదని తెలిపారు.ఈ సంవత్సరం 26,200 మందికి ఉపాధి రుణాలు కల్పించే ప్రణాళిక అమలు జరుగుతోందని, అదేవిధంగా నైపుణ్యాల అభివృద్ధి కోసం నాక్ సంస్థ ఆధ్వర్యంలో 3 కోట్ల నిధులతో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించి నట్లు వివరించారు. ముఖ్యం గా ఎస్సీ యువతలో ఆర్థిక అక్షరాస్యత, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ పెంపొందించే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, 2047 నాటికి ప్రతి ఎస్సీ కుటుంబం నుండి కనీసం ఒక పారిశ్రామిక వేత్త లేదా వ్యాపారవేత్త ఎదగడం లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు.గత ప్రభుత్వ కాలంలో నిలిచిపోయిన ఎన్.ఎస్.ఎఫ్.డి.సి, ఎన్.ఎస్.కె.ఎఫ్.డిసి ఆర్థిక సహాయ కార్యక్రమాలను త్వరలో పునరుద్ధరిస్తామని ఛైర్మన్ తెలిపారు. జిల్లాలో మాల యువత, పెద్దలతో సమావేశం ద్వారా వారి అవసరాలు, ఆకాంక్షలను తెలుసుకొని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, జిల్లాలోని వనరులను దృష్టిలో ఉంచుకుని లోకలైజ్డ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తామని వివరించారు. "కార్పొరేషన్ అందిస్తున్న ఉపాధి, శిక్షణా కార్యక్రమాలను ఎస్సీ యువత సద్వినియోగం చేసుకోవాలి" అని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్లు దానం లాజర్ బాబు, కొల్లాబత్తుల అప్పారావు, చెల్లి అశోక్, మద్దా మణి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జె. సత్యవతి పాల్గొన్నారు.

## గొల్లపాలెం శ్రీ గోకనేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ మంగళవారం విశేష పూజలు



**కాజులూరు, పెన్ పవర్,ఆగస్టు 19:**కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ బాలా త్రిపురసుందరి సమేత గోకనేశ్వర స్వామి దేవాలయంలో, శ్రావణ మంగళవారం సందర్భంగా విశేష ఆరాధనలు ఘనంగా నిర్వహించారు.ఈ మంగళవారం ఏకాదశి - ఆరుద్ర నక్షత్ర యోగం కావడంతో ప్రత్యేక శోభాయమానంగా ఉత్సవాలు కొనసాగాయి.ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ వేదమూర్తి పూజ్యం మల్లికార్జున గారి పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు జరిగాయి. అమ్మవారికి కుంకుమార్చన, గాజుల సమర్పణ చేసి భక్తులు తమ కోరికలు నెరవేరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయం అంతటా మంత్రోచ్చా రణల మధ్య భక్తి వాతావరణం నెలకొంది. సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ విశేష పూజల్లో స్థానిక భక్తులతో పాటు పరిసర గ్రామాల నుండి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి, అమ్మవారి దివ్యదర్శనం చేసుకున్నారు.ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి ఆధ్యాత్మిక చైతన్యంతో మారుమ్రోగింది. అర్చకులు మాట్లాడుతూ, "శ్రావణ మంగళవారాల్లో గోకనేశ్వర స్వామి, త్రిపురసుందరి అమ్మవారిని దర్శించుకుంటే అఖండ ఐశ్వర్యం, క్షేమం లభిస్తుందనే నమ్మకం ఉంది" అని తెలిపారు.

## ప్రతిభను గౌరవించడం మన సాంప్రదాయం.









**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 19**: ప్రతిభను గౌరవించడం మన సాంప్రదాయం లో భాగమని ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎస్ విజయబాబు అన్నారు. స్థానిక విజయా నర్సింగ్ హోమ్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో సన్మాన సభ మంగళవారం నిర్వహించారు. డాక్టర్ విజయబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ అవసరాల తిరుమలరావు (కిషోర్), ఏలేశ్వరం ఆగ్గిలియం స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రమీల ను ఘనంగా సన్మానించారు. ఇటీవల ఆగస్టు 15న కాకినాడలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో
ఉత్తమ వీఆర్వో గా అవార్డు పొందిన కిషోర్ ను ఏలేశ్వరం మండల్ తాసిల్దార్ ఆనంద్ కుమార్ సత్కరించగా, రెండు తెలుగు రాష్ట్రాల నుండి వరల్డ్ యూత్ ఆర్గనైజేషన్ సమావేశాలకు ఎంపికై ఇటలీ దేశంలోని రోమన్ ప్రదేశాలు సందర్శించిన ఆగ్జిలియం స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రమీలను ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి సునీత సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాసేవకుడు రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు జన్మదిన వేడుకలు








**కాకినాడ స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్ ఆగస్టు 19:**రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు జన్మదిన వేడుకలు మంగళవారం కాకినాడలోని ఆయన కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ఆయన తనియుడు శ్రీ సూర్య సానా ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు.ముందుగా సర్వమత ప్రార్థనలు నిర్వహించగా, వివిధ మతపెద్దలు సానా సతీష్ బాబు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. అనంతరం ఆశ్రయ జిల్లా వికలాంగుల సమాఖ్యకు చెందిన సుమారు 500 మంది విభిన్న ప్రతిభావంతులకు రేషన్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. అలాగే పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, మహిళలకు కొత్త వస్త్రాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు దుప్పట్లు, రేషన్ కిట్లు అందజేశారు.తర్వాత సతీష్ బాబు జన్మదిన కేక్ కట్ చేయగా, వేడుకలో పాల్గొన్న ప్రజలు ఉత్సాహంగా సంబరాలు జరిపారు.ఈ సందర్భంగా కార్యాలయ ఇన్‌ఛార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి మాట్లాడుతూ, "సానా సతీష్ బాబు గారి జన్మదినం పేద ప్రజలకు సహాయాన్ని అందించే సేవా కార్యక్రమాలకు అంకితం చేయడం ఆనందదాయకం. ఉదయం నుంచే అభిమానులు, కార్యకర్తలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టారు" అని తెలిపారు.వేడుకల్లో పాల్గొన్న నాయకులు, ప్రజలు మాట్లాడుతూ, "సానా సతీష్ బాబు ప్రజల సమస్యలను మాత్రమే కాకుండా వాటి పరిష్కారం కోసం పార్లమెంటులో గళం వినిపిస్తున్నారు. ఆయన నిజంగా ఒక ప్రజాసేవకుడిగా నిలుస్తున్నారు" అని అన్నారు.
ఈ కార్యక్రమంలో అరిగెల శ్రీనివాస్ (బున్ని), నులుకుర్తి వెంకటేశ్వర రావు, చింతపల్లి అర్జున్, న్యూటన్ ఆనంద్, పెంకె శ్రీనివాస్ బాబా, వి.య్. దాసు, నెక్కంటి శ్రీనివాస్, గింజల శ్రీనివాస్, డా. చప్పడి వెంకటేశ్వరరావు, బీజేపీ నాయకులుమాలకొండయ్య, డా. అడ్డాల సత్యనారాయణ, గంజి గోపి, బొబ్బిల గోవిందు, కాకరపల్లి చలపతిరావు, సీతయ్యదొర, లీల ప్రశాంతి, దేవ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా టిడిపి బ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర నాయకులు బావిడిపార్టీ శ్రీకృష్ణ, ప్రతిపాడు అధ్యక్షులు హనుమంతు ప్రసాద్, వెంకటరమణ, రామచంద్రపురం అధ్యక్షుడు రామచంద్రరావు కూడా హాజరయ్యారు. సంజయ్ నగర్ నుండి రాయుడు దుర్గ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రమాదాల నియంత్రణకు 'ఓవర్ స్పీడ్' వాహనాలపై ప్రత్యేక డ్రైవ్

- గత వారం రోజులుగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన జిల్లా పోలీసులు
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్




**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం, ఆగస్టు 19** :రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐపిఎస్ గారి ఆదేశాలతో రహదారి భద్రత, ప్రమాదాల నియంత్రణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలోని బ్లాక్ స్పాట్స్, హైవేల పై, ముఖ్య కూడళ్ళు వద్ద విస్తృతంగా తనిఖీలు చేపట్టి 'ఓవర్ స్పీడ్' తో వెళ్ళే వాహనాలపై కేసులు నమోదు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ఆగస్టు 19న తెలిపారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మాట్లాడుతూ - రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఆదేశాలతో రహదారి భద్రతకు జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 11 నుండి 17 వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి నిబంధనలకు విరుద్ధంగా అతివే గంతో వెళ్ళే వాహనాలపై 23 కేసులు నమోదు చేసి, ఈ- చలానాగా రూ.25,665/- లను విధించామన్నారు. స్పెషల్ డ్రైవ్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషను పరిధిలోని బ్లాక్ స్పాట్స్ వద్ద వాహన తనిఖీలు చేపట్టామన్నారు. వాహనదారులకు అతివేగంతో వాహ నాలు నడపడం వలన కలిగే అనర్థాలను సంబంధిత అధికార్లు వాహనదారులకు వివరిస్తూ, కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటించాలని,తప్పనిసరిగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్స్ ధరించాలన్నారు. ప్రతీ వాహన దారుడు భద్రత ప్రమాణాలను పాటిస్తూ,
సురక్షితంగా గమ్య స్థానాలు చేరుకోవాలన్నారు. రహదారి భద్రత నియమాలను అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని వాహనదారులను జిల్లా ఎస్పీ హెచ్చరించారు. అతివేగంతో వాహ నాలు నడపడం వలన ప్రమాదాలకు గురై, ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందన్న వాస్తవా న్ని ప్రతీ వాహనదారుడు గుర్తించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.ఈ ప్రత్యేక డ్రైవ్ ను విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యా రెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు పర్యవేక్షించారన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com